ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 19 పేజీలు : 8+8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ సోమవారం 1 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 19 PAGES : 8+8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD MON 1 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur




## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం...
# 11 మంది దుర్మరణం

- శివగంగ జిల్లా తిరుపత్తూర్ సమీపంలో ఘటన
- కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో పెరగనున్న మృతుల సంఖ్య
- వారం రోజుల వ్యవధిలోనే ఇది రెండో పెద్ద బస్సు ప్రమాదం



**హైదరాబాద్ పెన్ పవర్:**తమిళనాడులో ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శివగంగ జిల్లాలోని తిరుపత్తూర్ సమీపంలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో ఒక చిన్నారితో సహా 11 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే, ఒక బస్సు తిరుప్పూర్ నుంచి కారైకుడి వస్తుండగా... మరో బస్సు కారైకుడి నుంచి దిండిగల్‌కు ప్రయాణిస్తోంది. తిరుపత్తూర్ వద్దకు రాగానే ఈ రెండు బస్సులు ఢీకొన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులను శివగంగ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వివరాలు 2లో..



## నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన సంబరాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో ప్రజాప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 1 నుంచి ప్రజాపాలన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందులో భాగంగా ఒక్కో రోజు ఒక్కో జిల్లాలో ఉత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు. డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ ఉత్సవాలు ప్రారంభించి.. రోజుకో జిల్లాలో జరపనున్నట్లు తెలిపారు.

**ఉత్సవాలపై భట్టీ కామెంట్స్:**

రెండేళ్ల ప్రజాపాలనపై సంబరాలపై నిర్దిష్ట ప్రణాలిక
(డిసెంబర్ 01) మక్తల్, (డిసెంబర్ 02) కొత్తగూడెంలో సంబరాలు
డిసెంబర్ 3న కరీంనగర్ హుస్నాబాద్, 4న ఆదిలాబాద్ జిల్లాలో,
5న వరంగల్ నర్సంపేట, 6న నల్గొండ జిల్లా దేవరకొండ
7న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే ఉత్సవాలకు సీఎం హాజరవుతారు, 8,9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్...డిసెంబర్ 8న.. ఈ రెండేళ్లలో ఏం చేశామో చెబుతాం. 9న విజన్ డాక్యుమెంట్ రిలీజ్ చేస్తాం. 10,11,12న సందర్శనకు ప్రజలకు అనుమతి 13 న లియోనల్ మెస్సీ.. ఉప్పల్ స్టేడియంలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడతారు ఆడతారు, 2047 విజన్ లో భాగంగా తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడేందుకు విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తాం.

# తెలంగాణ రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ గా విభజించాం

## గ్లోబల్ సమ్మిట్ సమీక్షలో సీఎం రేవంత్

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ పై సచివాలయంలో సీఎం రేవంత్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్లోబల్ సమ్మిట్ రైజింగ్ తెలంగాణ 2047 బ్రోచర్ ను రిలీజ్ చేశారు సీఎం. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించిన సీఎం.. అభివృద్ధి చెందిన తెలంగాణను అందించాలన్నదే తమ లక్ష్యం అని అన్నారు. బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తమ లక్ష్యమని.. గ్లోబల్ సమ్మిట్ లో విజన్ డాక్యుమెంట్ ను ప్రకటిస్తామని చెప్పారు.
విజన్ డాక్యుమెంట్ కు తెలంగాణ రైజింగ్ 2047 అని పేరు పెట్టుకున్నాం
విజన్ డాక్యుమెంటులో రెండు ప్రధానమైన అంశాలు
ఇందులో ఒకటి విజన్, రెండోది స్ట్రాటజీ
ఈ డాక్యుమెంట్ రూపకల్పనలో ప్రముఖులు, నిపుణుల సలహాలు తీసుకున్నాం
ISB, నీతిఆయోగ్ సంస్థలతో సలహాలు తీసుకున్నాం
స్ట్రాటజీలో భాగంగా తెలంగాణను మూడు విభాగాలుగా తీసుకున్నాం
తెలంగాణ అభివృద్ధికి మూడు సూత్రాలు
క్యూర్, ప్యూర్, రేర్ గా రాష్ట్రాన్ని విభజించాం
క్యూర్ అంటే కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ
ప్యూర్ అంటే పెరీ అర్బన్ ఎకానమీ



రేర్ అంటే రూరల్ అగ్రికల్చరల్ ఎకానమీ
ఈ మూడు రీజియన్ల అభివృద్ధికి ప్రాణాళికలు సిద్ధం
హైదరాబాద్ ORR లోపల ప్రాంతంలో వివిధ విభాగాల పాలన ఉంది
అందుకే ఈ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ గా గుర్తించాం
కోర్ అర్బన్ రీజియన్ ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాల్సి ఉంది.
నగరం నుంచి కాలుష్యరహిత పరిశ్రమలను బయటికి పంపిస్తాం
కాలుష్య రహిత నగరంగా మార్చాలంటే దీన్ని క్యూర్ చేయాల్సిందే
తెలంగాణలో మరిన్ని ఎయిర్ పోర్టులు రావాల్సి ఉంది
ORR,RRR మధ్య ప్రాంతాన్ని పెరి అర్బన్ రీజియన్ గా గుర్తించాం
ఈ ప్రాంతాన్ని మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ గా మారుస్తాం
భవిష్యత్తు కోసం పారదర్శక పాలసీలు తీసుకురాబోతున్నాం
మా పోటీ ఏపీ, కర్ణాటక పక్క రాష్ట్రాలతో కాదు.. చైనా, జపాన్, సింగపూర్ లాంటి దేశాలతో..
బెంగళూరు టూ హైదరాబాద్.. హైదరాబాద్ టూ అమరావతి.. అమరావతి టూ చెన్నైకి బుల్లెట్ ట్రైన్లు కావాలని కేంద్రాన్ని అడిగి ఒప్పించాం
బుల్లెట్ ట్రైన్లతో పాటు గ్రీన్ ఫీల్డ్ హైవేలు కూడా వేస్తున్నాం
మచిలీపట్నం పోర్టుకు కనెక్టివిటీ అభివృద్ధి చేస్తున్నాం

## గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ

### రేవంత్ సర్కారుపై హరీశ్ ఫైర్



- కాంగ్రెస్, బీజేపీలు తోడు దొంగలంటూ హరీశ్ రావు విమర్శ
- గల్లీలో కుస్తీ, ఢిల్లీలో దోస్తీ అంటూ ఎద్దేవా
- స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను నిలదీయాలని పిలుపు

**హైదరాబాద్ పెన్ పవర్:**మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కాం గ్రెస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిం చారు. ఆ రెండు పార్టీలూ తోడు దొంగలని, వారి మధ్య 'గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ' నడుస్తోందని ఆయన ఆరోపించారు. కల్వకుర్తికి చెందిన పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ఆయన నివాసంలో బీఆర్ఎస్‌లో చేరిన

వివరాలు 2లో..

## నక్సల్ ఉద్యమానికి మరో దెబ్బ... 37 మంది మావోయిస్టుల లొంగుబాటు

- ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో 37 మంది మావోయిస్టులు లొంగుబాటు
- వీరిలో 27 మందిపై మొత్తం రూ. 65 లక్షల రివార్డు
- ప్రభుత్వ 'పూనా మర్గం' పునరావాస విధానంతోనే మార్పు
- లొంగిపోయిన వారికి రూ. 50 వేల ఆర్థిక సాయం, ఇతర ప్రయోజనాలు
- గ్రామస్తుల మద్దతు కరువవడంతోనే లొంగుబాటని వెల్లడి

వివరాలు 2లో..



## బలహీనపడిన 'దిత్వా' తుపాను... అయినప్పటికీ ఏపీకి భారీ వర్ష సూచన

- ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు
- నెల్లూరు, అన్నమయ్య జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక

**హైదరాబాద్ పెన్ పవర్:**నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడి న 'దిత్వా' తుపాను తీవ్రవా యుగుండంగా బలహీనపడింది. శ్రీలంక తీరాన్ని తాకిన అనం తరం ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ బలహీనపడినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ




వివరాలు 2లో..

## 'ఐబొమ్మ' వెబ్‌సైట్‌లో నేను కూడా సినిమాలు చూశాను

### సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు

- 'ఐబొమ్మ' రవిని కాదు, సినిమా మాఫియాను ఉరితీయాలన్న నారాయణ
- వందల రూపాయల టికెట్ ధరల వల్లే ఇలాంటివి పుట్టుకొస్తున్నాయని వెల్లడి
- వ్యవస్థలోని లోపాలే రవి లాంటి వారిని తయారుచేస్తున్నాయని వ్యాఖ్యలుస
- ఒక హిడ్మాను చంపితే వెయ్యి మంది పుడతారన్న నారాయణ



వివరాలు 2లో..

## సీఎం రేవంత్ రెడ్డి సోదరుడిని కలిసిన దర్శకుడు రాంగోపాల్ వర్మ

- సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డితో ఆర్జీవీ భేటీ
- సోషల్ మీడియాలో ఫోటో షేర్ చేసిన ప్రముఖ దర్శకుడు
- కొండల్ రెడ్డి పట్ల కూడా సోదరుడి లాంటిదేనని వర్మ వ్యాఖ్య
- ఈ సమావేశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ (ఆర్జీవీ) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డిని కలిశారు. ఈ సమావేశానికి సంబంధించిన ఫోటోను ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేయడంతో ప్రస్తుతం ఇది రాజకీయ, సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఈ భేటీ గురించి వర్మ తనదైన శైలిలో ఓ ఆసక్తికరమైన వ్యాఖ్యను జోడించారు. "ఈయన రేవంత్ రెడ్డి కాదు.. సింహం లాంటి రేవంత్ సోదరుడు కొండల్ రెడ్డి. తన సోదరుడికి

వివరాలు 2లో..



## భారత క్రీడారంగానికి ఇది 'సూపర్ హిట్' నెల: 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ ప్రశంసల వర్షం



- మహిళల క్రికెట్, కబడ్డీ ప్రపంచకప్‌ల విజయాలపై ప్రత్యేక అభినందనలు
- అంధుల మహిళా క్రికెట్ జట్టు విజయం చరిత్రలో నిలిచిపోతుందన్న ప్రధాని
- డెఫ్లింపిక్స్, వరల్డ్ బాక్సింగ్‌లోనూ పతకాల పంట పండించిన భారత క్రీడాకారులు
- విజేతల ధైర్యం, పట్టుదల దేశానికే స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రాజధానికి అసలు ఎన్ని ఎకరాలు కావాలి? భూసమీకరణ ఆగదా?

ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలి. ప్రజలకు తాము తీసుకుంటున్న నిర్ణయాలను వివరించాలి. గోప్యంగా ఉంచితే అనేక అనుమానాలు బయలుదేరతాయి. రాజధాని అమరావతి విషయంలోనూ ఇదే జరుగుతుంది. గతంలో మొదటిదశలో రైతుల నుంచి సేకరించిన 34 వేల ఎకరాలు, ప్రభుత్వానికి సంబంధించిన భూములు మొత్తం యాభై నాలుగు వేల ఎకరాలున్నాయి. అయితే ఈ యాభై నాలుగు వేల ఎకరాల్లో కేవలం ఏడు వందల ఎకరాలు మాత్రమే మిగిలాయని ప్రభుత్వం చెబుతుంది. మరొకసారి రెండో విడత భూసేకరణకు సిద్ధమయింది. దీంతో అనేక అనుమానాలు ప్రజలు, రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే ప్రధాన మీడియాల్లోనూ, సోషల్ మీడియాల్లోనూ అనేక రకాలుగా ప్రచారం జరుగుతుంది. కప్పి ఉంచడం వల్ల రెండో విడత సమీకరణపై పడే అవకాశముంది.

**యాభై నాలుగువేల ఎకరాల్లో...**

రాజధాని పేరుతో సేకరించిన తొలివిడత 54 వేల ఎకరాల్లో రాజధాని ఎక్కడ అన్నది చెప్పాలన్నది ప్రజల నుంచి వినిపిస్తున్న ప్రశ్న. ముంబయి ఛత్రపతి విమానాశ్రయం 1850 ఎకరాల్లో ఉంటే అమరావతికి ఐదు వేల ఎకరాలు ఎందుకన్న ప్రశ్న తలెత్తుంది. పైసా తీసుకోకుండా రాజధాని కోసం రైతులు భూములు ఇస్తే పప్పు బెల్లాలుగా ఇష్టమొచ్చినట్లు పంపిణీ చేయడం ఏంటన్న ప్రశ్న తలెత్తుంది. ఇంజినీరింగ్ కళాశాలలకు ఎకరం యాభై లక్షలకు కేటాయించినా కనీసం రాజధాని రైతుల పిల్లలకు ఆ కళాశాలల్లో రాయితీ కూడా ఇవ్వడం లేదు. తామిచ్చిన భూముల్లోనే తమపై పెత్తనం ఎందుకని కొందరు రైతులు ప్రశ్నిస్తున్నారు. మొదటి దశలో 25 గ్రామాల నుంచి 34 వేల ఎకరాలు తీసుకున్నారు. 29 వేల మంది రైతులు భూములు ఇచ్చారు. వారికి ఇచ్చిన ప్లాట్లకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం ఎందుకు సిద్ధమవ్వాలని వారు ప్రశ్నిస్తున్నారు.

**పదకొండేళ్ల నుంచి...**

ఒకవైపు తమ సమస్యలు పదకొండేళ్ల నుంచి అలాగే ఉన్నా, మరికొందరిని బలి చేయడానికి ఎందుకు నిర్ణయాలు తీసుకుంటారని రాజధాని రైతులు ప్రశ్నిస్తున్నారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు కూడా ఇదే ప్రశ్నను లేవనెత్తారు. రాజధానికి రెండో విడత భూసమీకరణకు భూములిచ్చి తొలి విడత ఇచ్చిన రైతులకు అన్యాయం చేయవద్దని ఆయన కోరుతున్నారు. అసలు యాభై నాలుగు వేల ఎకరాలకు ఎవరెవరికి ఇచ్చారని శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా ఒకటి అభివృద్ధి జరిగిన తర్వాత మరొక దానిని అభివృద్ధి చేయడం కోసం సేకరించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ పనిచేయకుండా రాజధాని నిర్మాణానికి ఎన్ని వేల ఎకరాలు కావాలో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

**మొదటి దశలో ఇచ్చిన భూముల్లో...**

మొదటి దశలో ఇచ్చిన భూముల్లో డిజైన్లు వేసి రాజధాని నిర్మాణానికి ఓకే అని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు తాజాగా మలి విడత భూసమీకరణకు తాము ఎందుకు సహకరించాలన్న ప్రశ్న రైతుల నుంచి సూటిగా వినిపిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం పారదర్శకంగా రాజధాని భూముల విషయంలో వ్యవహరించాలని కోరుతున్నారు. అలాగని ముందుకు వెళితే తాము న్యాయస్థానాలను ఆశ్రయించక తప్పదని వడ్డే శోభనాద్రీశ్వరరావు లాంటి రైతు సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు. ఏ రాష్ట్రంలోనైనా విమానాశ్రయం ముప్పయి నుంచి నలభై కిలోమీటర్ల దూరంలో ఉంటుందని, కానీ రాజధాని నడిబొడ్డులో విమానశ్రయం నిర్మాణం అవసరమా? ఇక గన్నవరం విమానాశ్రయాన్ని ఏం చేయనున్నారో చెప్పాలంటూ నిలదీస్తున్నారు. మొత్తం మీద రెండో విడత భూసమీకరణ మాత్రం ప్రభుత్వానికి అంత తేలికగా కనిపించడం లేదు.

# బలహీనపడిన 'దిత్వా' తుపాను...

- మొదటి పేజి తరువాయి

(ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. అయితే, దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ, గత 6 గంటల్లో తుపాను గంటకు 5 కిలోమీటర్ల వేగంతో కదులుతూ బలహీనపడిం దని తెలిపారు. సోమవారం ఉదయానికి ఇది మరింత బలహీనపడి సాధారణ వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. తుపాను ప్రభావంతో సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు గట్టిగా హెచ్చరించారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 45 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. వర్షాల హెచ్చరికల నేపథ్యంలో నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడొచ్చని అధికారులు తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా నెల్లూరు, అన్నమయ్య జిల్లాల్లోని అన్ని విద్యాసంస్థలకు ప్రభుత్వం సోమవారం సెలవు ప్రకటించింది. మరోవైపు, తిరుమలలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో శ్రీవారి భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ప్రభుత్వ యంత్రాంగం సూచించింది. ఎన్డీఆర్ఎఫ్, పోలీసు బృందాలను సిద్ధంగా ఉంచారు.

# సీఎం రేవంత్ రెడ్డి సోదరుడిని కలిసిన దర్శకుడు రాంగోపాల్ వర్మ

- మొదటి పేజి తరువాయి

ఉన్నంత బలమైన పట్టు ఈయనకీ ఉంది" అని వర్మ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్య ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.అయితే, వీరిద్దరి మధ్య భేటీ ఎందుకు జరిగిందనే విషయంపై స్పష్టత లేదు. ఇది కేవలం మర్యాదపూర్వక సమావేశమా లేక దీని వెనుక ఏదైనా ఇతర కారణం ఉందా అనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. సాధారణంగా రాజకీయ నాయకులు, ప్రముఖులతో వర్మ సమావేశం

కావడం, ఆ తర్వాత వారిపై సినిమాలు ప్రకటించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొండల్ రెడ్డితో భేటీ వెనుక ఉద్దేశం ఏమై ఉంటుందా అని పలువురు చర్చించుకుంటున్నారు.

# గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ

- మొదటి పేజి తరువాయి

సందర్భంగా హరీశ్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర ప్రయోజనాలను, హక్కులను కాపాడటంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్ రావు మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజలకు బాకీ పడిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను 'మా బాకీ పైసలు ఎప్పుడు ఇస్తారు?' అని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ, తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ కూడా తేలేకపోయారని విమర్శించారు. పక్క రాష్ట్రాలకు కేంద్రం వేల కోట్లు కేటాయిస్తుంటే, తెలంగాణకు మాత్రం మొండిచెయ్యి చూపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో కళకళలాడిన హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాలు రేవంత్ రెడ్డి

అనాలోచిత నిర్ణయాల వల్ల వెలవెలబోతున్నాయని, రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలు చేశారని దుయ్యబట్టారు.గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకులను ప్రజలు నిలదీయాలని ఆయన కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# నక్సల్ ఉద్యమానికి మరో దెబ్బ... 37 మంది మావోయిస్టుల లొంగుబాటు

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దంతెవాడ జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న 'లోన్ వర్రాటు', 'పూనా మర్గం' (పునరావాసం ద్వారా పునరుజ్జీవనం) పథకాలకు ఆకర్షితులై 37 మంది మావోయిస్టులు ఆదివారం లొంగిపోయారు. వీరిలో 27 మందిపై మొత్తం రూ. 65 లక్షల రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు.హింసామార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ పునరావాస విధానంపై తమకు పూర్తి నమ్మకం ఉందని లొంగిపోయిన మావోయిస్టులు పేర్కొన్నారు. దంతెవాడలోని డీఆర్జీ కార్యాలయంలో పోలీసు, సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారుల సమక్షంలో వీరు లొంగిపోయారు. వీరిలో 12 మంది మహిళలు కూడా ఉన్నారు. వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ మాట్లాడుతూ.. "మా నిరంతర ప్రయత్నాలు, స్థానిక ప్రజల మద్దతు ఫలించాయి. అడవుల్లో జీవించడం కష్టంగా మారిందని, పోలీసులు అన్ని ప్రాంతాలకు చేరుకుంటున్నారని, గ్రామస్తుల నుంచి కూడా మద్దతు లభించడం లేదని లొంగిపోయిన వారు చెబుతున్నారు" అని వివరించారు.

లొంగిపోయిన వారిలో కొందరు సీనియర్ మావోయిస్టు కమాండర్లకు బాడీగార్డులుగా పనిచేసిన వారు కూడా ఉన్నారని తెలిపారు.ప్రభుత్వ పునరావాస విధానం ప్రకారం లొంగిపోయిన వారికి రూ. 50,000 ఆర్థిక సాయంతో పాటు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ, వ్యవసాయ భూమి వంటి అదనపు ప్రయోజనాలు అందిస్తారు. గత 20 నెలల్లో దంతెవాడ జిల్లాలో 165 మంది రివార్డు ఉన్న మావోయిస్టులతో సహా మొత్తం 508 మంది లొంగిపోయారని అధికారులు తెలిపారు. ఈ పరిణామం హింసారహిత బస్తర్ దిశగా వేసిన మరో కీలక అడుగు అని వారు అభివర్ణించారు.

# భారత క్రీడారంగానికి ఇది 'సూపర్ హిట్' నెల:

## 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ ప్రశంసల వర్షం

భారత క్రీడా రంగానికి గడిచిన నెల ఒక సూపర్ హిట్ నెలగా నిలిచిపోయిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 128వ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడుతూ.. పలు అంతర్జాతీయ క్రీడా పోటీలలో భారత క్రీడాకారులు సాధించిన అద్భుత విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. క్రికెట్ నుంచి కబడ్డీ, బాక్సింగ్ వరకు వివిధ రంగాల్లో మన అథ్లెట్లు దేశానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు.ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, "భారత క్రీడా రంగం పరంగా ఈ నెల ఒక సూపర్ హిట్‌గా నిలిచింది. ఐసీసీ మహిళల ప్రపంచ కప్ గెలవడంతో ఈ నెల ప్రారంభమైంది. ఆ తర్వాత కూడా క్రీడా మైదానాల్లో మన వాళ్ల జోరు కొనసాగింది. కొద్ది రోజుల క్రితం టోక్యోలో జరిగిన డెఫ్లింపిక్స్‌లో భారత క్రీడాకారులు 20 పతకాలు సాధించి, ఇప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు" అని తెలిపారు.అంతేకాకుండా, భారత మహిళా కబడ్డీ జట్టు ప్రపంచ కప్‌ను కైవసం చేసుకోవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. టోర్నమెంట్ ఆరంభం నుంచి చివరి వరకు ఆధిపత్యం ప్రదర్శించిన మన అమ్మాయిలు, గ్రూప్ స్టేజ్‌లోని అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించారు. సెమీ-ఫైనల్‌లో ఇరాన్‌పై 33%-%21 స్కోరుతో గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లారు. తుదిపోరులో చైనీస్ తైపీ జట్టును 35%-%28 తేడాతో ఓడించి విశ్వవిజేతగా నిలిచారు. "మన మహిళా క్రీడాకారులు కబడ్డీ ప్రపంచ కప్ గెలిచి చరిత్ర సృష్టించారు. టోర్నమెంట్ అంతటా వారి అద్భుతమైన ప్రదర్శన ప్రతి భారతీయుడి హృదయాన్ని గెలుచుకుంది" అని మోదీ పేర్కొన్నారు.ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, గ్రేటర్ నోయిడాలో జరిగిన వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లోనూ భారత బాక్సర్లు పతకాల పంట పండించారు. ఈ టోర్నమెంట్‌లో మన క్రీడాకారులు మొత్తం 20 పతకాలు సాధించారు. ఇందులో తొమ్మిది స్వర్ణాలు, ఆరు రజతాలు, ఐదు కాంస్య పతకాలు ఉన్నాయి.అయితే, ఈ విజయాలన్నింటిలోనూ అంధుల మహిళా క్రికెట్ జట్టు సాధించిన ప్రపంచ కప్ విజయం అత్యంత ప్రత్యేకమైనదని ప్రధాని మోదీ అభివర్ణించారు. టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా నిలిచి కప్ గెలవడం వారి అసామాన్య ప్రతిభకు నిదర్శనమని అన్నారు. ఈ విజయం తర్వాత తాను జట్టు సభ్యులను తన నివాసంలో కలుసుకున్నానని ఆయన గుర్తుచేసుకున్నారు."మిత్రులారా, వీటన్నింటికన్నా ఎక్కువగా మన మహిళల అంధుల క్రికెట్ జట్టు ప్రపంచ కప్ గెలవడంపై చర్చ జరుగుతోంది. విశేషమేమిటంటే, ఈ టోర్నమెంట్‌లో మన జట్టు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా గెలిచింది. ఈ జట్టులోని ప్రతి క్రీడాకారిణిని చూసి దేశ ప్రజలు గర్విస్తున్నారు. కేవలం రెండు రోజుల క్రితమే నేను ఈ జట్టును ప్రధానమంత్రి నివాసంలో కలిశాను. నిజంగా, ఈ జట్టు ధైర్యం, పట్టుదల మనకు ఎంతో నేర్పుతాయి. మన క్రీడా చరిత్రలోని గొప్ప విజయాలలో ఇదొకటి. ఇది ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని ప్రధాని మోదీ భావోద్వేగంగా ప్రసంగించారు. ఈ విజయాలు భారత క్రీడాకారుల అంకితభావానికి, కఠోర శ్రమకు నిదర్శనమని ఆయన కొనియాడారు.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం... 11 మంది దుర్మరణం

- మొదటి పేజి తరువాయి

తమిళనాడులో వారం రోజుల వ్యవధిలోనే ఇలాంటి ఘోర ప్రమాదం జరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం. నవంబర్ 24న తెన్కాశి జిల్లాలో రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొన్న ఘటనలో ఐదుగురు మహిళలు సహా ఆరుగురు మరణించగా, 56 మంది గాయపడ్డారు. ఆ ప్రమాదానికి డ్రైవర్ అతివేగమే కారణమని పోలీసులు నిర్ధారించారు. ఆ ఘటనలో మృతుల కుటుంబాలకు సీఎం ఎంకే స్టాలిన్ రూ. 3 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

# ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టాలి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని తెలుగుదేశం పార్టీ విజ్ఞప్తి చేసింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడాన్ని స్వాగతిస్తున్నామని, ఇదే తరహాలో ఏపీలోనూ ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని టీడీపీ పార్లమెంటరీ

పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు స్పష్టం చేశారు. సోమవారం నుంచి పార్లమెం ట్ శీతాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో, ఆదివారం ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరించాలని ఈ సమావేశంలో ప్రభుత్వం అన్ని పార్టీలను కోరింది. అయితే, ఇదే సమావేశంలో ప్రతిపక్షాలు ఓటర్ల జాబితా సవరణపై ఉన్న ఆందోళనలపై పార్లమెంటులో చర్చ జరగాలని పట్టుబట్టాయి.ఈ నేపథ్యంలో ఎన్డీయే మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ తరఫున లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. ఏపీలో ఓటర్ల జాబితా సవరణ ఆవశ్యకతను నొక్కిచెప్పారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అఖిలపక్ష సమావేశంలో తాము పలు కీలక అంశాలను లేవనెత్తినట్లు తెలిపారు. ముఖ్యంగా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా నదీ జలాల పంపిణీ అంశంపై ఈ సమావేశాల్లో సమగ్ర చర్చ జరగాలని కోరినట్టు వివరించారు. ఈ వివాదం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతోందని, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.

అలాగే, కేంద్ర ప్రభుత్వ పథకమైన జల్ జీవన్ మిషన్ గురించి కూడా ప్రస్తావించినట్లు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు. ఈ పథకం అమలు విధానం, దాని ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు చేకూరే ప్రయోజనాలపై స్పష్టత కోసం పార్లమెంటులో చర్చ జరపాలని కోరినట్లు చెప్పారు. దీనివల్ల పథకం అమలులో పారదర్శకత వస్తుందని, రాష్ట్రానికి దక్కాల్సిన ప్రయోజనాలు పూర్తిగా అందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

ఇదిలా ఉండగా, ఓటర్ల జాబితాలో పేర్లను సరిచూసుకునేందుకు వీలుగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో %ూ×=% షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం మరో వారం పాటు పొడిగించింది. రాబోయే ఎన్నికల నాటికి ఓటర్ల జాబితాలను మరింత కచ్చితంగా, సమగ్రంగా తీర్చిదిద్దేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అండమాన్ నికోబార్ దీవులు, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. తాజా షెడ్యూల్ ప్రకారం, గణన ప్రక్రియను డిసెంబర్ 11 వరకు పొడిగించారు. ముసాయిదా ఓటర్ల జాబితాను డిసెంబర్ 16న ప్రచురించి, 2026 జనవరి 15 వరకు అభ్యంతరాలు, చేర్పులకు అవకాశం కల్పిస్తారు. తదుపరి దశలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా ఈ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపట్టే అవకాశం ఉంది.

# 'ఐబొమ్మ' వెబ్‌సైట్‌లో నేను కూడా సినిమాలు చూశాను: సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు

సీపీఐ అగ్రనేత కె.నారాయణ 'ఐబొమ్మ' వెబ్‌సైట్ వ్యవహారంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐబొమ్మ రవిని శిక్షించడం కంటే అసలైన సినిమా మాఫియాను ఉరితీయాలని, అప్పుడే సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు. తాను కూడా ఐబొమ్మలో ఉచితంగా సినిమాలు చూశానని ఈ సందర్భంగా నారాయణ వెల్లడించారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.టికెట్ ధరలను రూ.600-700కు పెంచితే సామాన్యులు సినిమాలు ఎలా చూస్తారని ఆయన ప్రశ్నించారు. "కోట్లు ఖర్చుపెట్టి, టికెట్ ధరల కోసం అడుక్కుంటారు. సామాన్య ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వం సాయం చేస్తుందా? కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వారిని ఐబొమ్మ రవి దెబ్బకొట్టారు" అని నారాయణ వ్యాఖ్యానించారు. ఒకరిని జైల్లో వేయడం వల్ల ప్రయోజనం లేదని, వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాలని సూచించారు.

వ్యవస్థలోని లోపాలను సరిచేయనంత కాలం ఇలాంటి వ్యక్తులు పుట్టుకొస్తూనే ఉంటారని నారాయణ హెచ్చరించారు. "ఒక ఐబొమ్మ రవిని జైలులో వేస్తే మరో వంద మంది వస్తారు. అదే విధంగా, మావోయిస్టు నేత హిడ్మాను చంపడం ద్వారా వెయ్యి మంది హిడ్మాలు పుడతారు" అని అన్నారు. వ్యవస్థాగత వైఫల్యాల వల్లే రవి లాంటి వారు తప్పుడు మార్గంలోకి వెళుతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.వ్యక్తులను శిక్షించడం సమస్యకు పరిష్కారం కాదని, అసలు సమస్య వ్యవస్థలోనే ఉందని నారాయణ స్పష్టం చేశారు. ఈ వ్యవస్థే ఐబొమ్మ రవి లాంటి వ్యక్తులను సృష్టిస్తోందని, లోపాలను సరిదిద్దకపోతే భవిష్యత్తులోనూ ఇలాంటి వారు వస్తూనే ఉంటారని ఆయన పేర్కొన్నారు.

# మాదకద్రవ్యాల నివారణపై సైకిల్ ర్యాలీలో ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు







**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 30:**మాదకద్రవ్యాల వ్యసనాన్ని నిర్మూలించేందుకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో కాకినాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "డ్రగ్స్ వద్దు బ్రో" సైకిల్ ర్యాలీలో ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విద్యార్థులు విస్తృతంగా పాల్గొన్నారు. ఈ విషయాన్ని ఆదిత్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు వెల్లడించారు.కాకినాడ జిల్లా ఈగల్ టీం సమన్వయంతో సర్పవరం జంక్షన్ నుండి భానుగుడి కూడలి వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముగింపు స్థలమైన భానుగుడి కూడలిలో విద్యార్థులు మానవ హారం ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన పోలీసు అధికారులు యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా లక్ష్యసాధన కోసం కృషి చేయాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కొత్త పరిచయాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రలోభపెట్టే వ్యక్తులను నమ్మవద్దని విద్యార్థులకు సూచించారు. మత్తు పదార్థాల కేసులకు సంబంధించిన శిక్షలు, 1972 టోల్ ఫ్రీ నెంబరు ప్రాధాన్యతపై వివరాలు అందించారు. వ్యసనాల వల్ల వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా తీవ్ర నష్టాలు వాటిల్లుతాయని హెచ్చరిస్తూ, ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అంతకుముందు విద్యార్థులు మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టీ. తేజేశ్వరరావుతో పాటు వాలంటీర్లను పోలీసు అధికారులు అభినందించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విభాగం సేవలను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ ఎన్. సుగుణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు ప్రశంసించారు.

# జగ్గంపేటలో "డ్రగ్స్ వద్దు బ్రో- సైకిల్ తొక్కు బ్రో" ర్యాలీ



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 30:** జగ్గంపేటలో ఆదివారం పోలీసులు "డ్రగ్స్ వద్దు బ్రో- సైకిల్ తొక్కు బ్రో" అనే నినాదంతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్, ఎస్సై టి.రఘునాధరావు తమ సిబ్బందితో కలిసి సైకిళ్ల పై జగ్గంపేట పురవీధుల్లో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. తమ ప్రాంతాల్లో ఉన్నటువంటి చాలామంది యువత ఎటువంటి గంజాయి వినియోగించకుండా చూసుకునే బాధ్యత తమపై ఉందన్నారు. అదేవిధంగా గంజాయి పండించడం, అమ్మడం, కొనడం మరియు రవాణా చేయడం వలన చట్టరీత్యా కఠినమైన శిక్షలు పడతాయన్నారు. మత్తు పదార్థాల వాడకంతో కలిగే శారీరక, మానసిక సమస్యలను వివరించారు. స్కూల్స్ మరియు కాలేజీల పరిసర ప్రాంతాలలో ఏదైనా డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు సంబంధిత సమాచారం ఉంటే ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 నెంబర్ కు తెలియచేయాలని, సమాచారం తెలిపిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం డ్రగ్స్ కలిగి ఉన్నా, విక్రయించినా లేదా వాడినా కఠినమైన శిక్షలు విధించబడతాయని 10 నుండి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు లక్షల రూపాయల జరిమానా పడే అవకాశం ఉందని వివరించారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ప్రతిజ్ఞ చేశారు.

# కొత్తపేటలో దోమల నిర్మూలనే లక్ష్యం- ఆరోగ్య విభాగం కసరత్తు





**కొత్తపేట, పెన్ పవర్, నవంబరు30:**కొత్తపేట మండల అభివృద్ధి అధికారివారి కార్యాలయంలో శనివారం జరిగిన హెల్త్ అసిస్టెంట్స్ వీక్లీ రివ్యూ మీటింగ్‌లో జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాల వారీగా జ్వరాలపై నిరంతర సర్వే నిర్వహించి, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా దోమల ఉత్పత్తిని అరికట్టే చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా సూచించారు.

డ్రైనేజీలు, నీటికుంటలు, నిల్వ నీటి ప్రాంతాల్లో దోమల గుడ్లు,లార్వా నిర్మూలన కోసం క్రిమిసంహారక మందుల స్ప్రేయింగ్‌ను క్రమం తప్పకుండా చేపట్టాలని, రక్షిత మంచినీటి క్లోరినేషన్ వాటర్‌ట్యాంకుల శుభ్రతపై నిరంతర పర్యవేక్షణ అవసరమని ఆయన తెలిపారు. రికార్డులను పరిశీలించి తగు మార్గనిర్దేశం చేస్తూ డెంగ్యూ కేసులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

దోమకాటు ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, ఫైలేరియా, మెదడువాపు వంటి వ్యాధుల ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరాన్ని కూడా నక్కా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి ఎస్. రాజబాబు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనం విజయవంతం చేద్దాం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 30.**తాడేపల్లిగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వం విప్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు సోమవారం జరగబోయే హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ, పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ గారి ఆధ్వర్యంలో 23వ వార్డు లో ప్రచారం చేపట్టారు.

కృష్ణుడు గుడి ప్రాంగణంలో భక్తులకు ఫామ్ ప్లేట్లు పంపిణీ చేస్తూ, రేపు మధ్యాహ్నం 3 గంటల నుండి ఎన్ కె గ్రౌండ్లో జరిగే ఈ మహాసమ్మేళనంలో ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్త జనులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని ఘనవిజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. పాల్గొన్న వారు 23వ వార్డు ప్రెసిడెంట్ కాకర్ల శివ, కోడిత్రాసు వెంకటేష్, బండి దుర్గా ప్రసాద్, సుధీర్, కృష్ణుడు గుడి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర బియ్యం కట్టి శ్రీ బలుసులమ్మ అమ్మవారి జాతరకు శ్రీకారం

## నేటి నుండి బలుసులమ్మ జాతర పనులు ప్రారంభం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 30.**తాడేపల్లిగూడెం గ్రామదేవత శ్రీ శ్రీ బలుసులమ్మ అమ్మవారి దేవస్థానం లో, స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వం విప్ శ్రీ బోలిశెట్టి శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు ఆలయ చైర్మన్ శ్రీరంగం రామాంజనేయులు (అంజి) ఆధ్వర్యంలో జాతర మహోత్సవ పనులకు భవ్యంగా శ్రీకారం చుట్టారు.

ఆదివారం ఉదయం 8:56 గంటలకు అమ్మవారి సన్నిధిలో విఘ్నేశ్వర మీది కట్టి, గణపతి పూజ, అభిషేకాలు మొదలైన శాస్త్రీయ కార్యక్రమాలను బ్రహ్మశ్రీ ఫణి శర్మ మరియు ఆలయ అర్చకులు ప్రదీప్ శర్మ, గోపీనాథ్ శర్మ, మల్లికార్జున రావు నూతనోత్సాహంతో నిర్వహించారు.

ఈ పూజా కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ శ్రీరంగం రామాంజనేయులుల తల్లిదండ్రులు శ్రీరంగం సత్యనారాయణ, శ్రీమతి సావిత్రి చేతుల మీదుగా పూర్తి చేసి, 12.03.2026 నుండి 27.03.2026 వరకు జరిగే శ్రీ బలుసులమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమానికి అంకురార్పణ చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారు

ఆలయ కార్య నిర్వహణ అధికారి బీవీ చంద్రశేఖర్, ఆలయ సభ్యులు నీలం సురేష్, దాట్ల జగన్నాథ రాజు, జయప్రకాశ్, పట్నాల రాంపండు, సిహెచ్ కిరణ్, చవ్వాకుల వెంకటరమణ, మల్లిడి రాంబాబు, రుద్ర విజయ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

జాతర నిమిత్తం విరాళాలు

జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వ్యాపారవేత్తలు అప్పన వెంకట సత్య రమేష్ కుమార్ దంపతులు (1,01,116 విరాళం ప్రకటించారు.

బలుసులమ్మ తల్లి లలితా పారాయణ సభ్యులు 1,01,116,

పాతూరు యూత్ సభ్యులు %ఆ% ఆలయ సభ్యులు సుంకర ధన బాబు 1,01,116 విరాళం ప్రకటించి అందరి అభినందనలు పొందారు.

# ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శనలు - భారత్ టాలెంట్స్ అవార్డ్స్ ప్రధానం





**అత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 30:**ర్యాలి గ్రామంలో అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్, శ్యామ్ జాదూగర్ మాయా ఈ బడి ఆధ్వర్యంలో పదవ జాతీయస్థాయి భారత్ టాలెంట్ చిల్డ్రన్స్ ఫెస్ట్ ఘనంగా జరిగింది. దేశవ్యాప్తంగా ఎంపికైన 18 మంది చిన్నారులు వివిధ కళారూపాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి బాల విభూషణ్, బాల భూషణ్, బాలశ్రీ అవార్డులు అందుకున్నారు.

ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎం. దివ్య రెడ్డి, సౌభాగ్య గ్రూప్ అధినేత చిన్నం చంద్రారెడ్డి దంపతులు చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ "చిన్నారులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లేందుకు కళ, కలలు దోహదం చేస్తాయి. పిల్లలకు ఇష్టమైన కళలో శిక్షణ ఇవ్వాలని తల్లిదండ్రులు ప్రోత్సహించాలి" అని సూచించారు.కార్యక్రమంలో శ్యామ్ జాదుగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు శ్యామ్ అన్నపూర్ణ, డాక్టర్ మోహిత్ సీత, తేజశ్రీ పాల్గొన్నారు.

# నలుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 30**: మండలంలోని జె.కొత్తూరు గ్రామ శివారు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఆదివారం జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5200 నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి జూదరులను కోర్టులో హాజరు పరుస్తామన్నారు. జూద క్రీడలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# విఫలమైన మావోయిస్టుల బంద్



**వై రామవరం, పెన్ పవర్, నవంబర్ 30 :** ఆదివారం ఏజెన్సీ బంద్ కు మావోయిస్టు పిలుపునివ్వగా విఫలమైందని పలువురు అంటున్నారు.

ఎన్ కౌంటర్ లకు నిరసనగా మావోయిస్టులు బంద్ కు పిలుపునివ్వగా విప్లమైందనే అంటున్నారు. ముందస్తు చర్యలలో భాగంగా ఏలేశ్వరం డిపో నుండి వైరామవరం వచ్చే బస్సు సర్వీసులను రద్దు చేశారు. యధావిధిగా ప్రైవేట్ సర్వీస్ లు తిరిగాయి. యధావిధిగా దుకాణాలు తెరుచుకున్నాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## బీసీ ఉద్యోగుల సంఘం కొత్త కార్యవర్గాన్ని ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకు పరిచయం






**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 30:**బీసీ ఉద్యోగుల సంక్షేమం, సంఘ బలోపేతం లక్ష్యంగా కాకినాడ జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మం ఆధ్వర్యంలో కాకినాడ నగర శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు కి ఆదివారం పరిచయం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వాసంశెట్టి కామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జోగా రామకృష్ణ, కాకినాడ నగర అధ్యక్షులు కదలి నాగరాజులను ఎమ్మెల్యే కొండబాబు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు బీసీ ఉద్యోగుల సంక్షేమానికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ తమకు అండగా ఉంటానని తెలిపారు.రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మం మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి బీసీ ఉద్యోగుల సంఘాన్ని బలోపేతం చేశామని తెలిపారు. డిసెంబర్ 20న జరగబోయే బీసీ ఉద్యోగుల మహాసభలో అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు అద్దంకి వెంకన్నబాబు, గంటి రాధాకృష్ణ, వాసంశెట్టి చక్రపాణి, కాకినాడ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ సంగాడి రాజసింహ వర్మ, రాపర్తి శ్రీనివాస్, డి. ఏడు కొండలు, చిట్టిబాబు, ఈగల శ్రీను, వనుము శ్రీనివాస్, మల్లాడి గంగాధర్ వర్మ, వాసంశెట్టి కృష్ణమూర్తి, నరసింహమూర్తి, ములంపాక శ్రీనివాసరావు, కోలాటి అచ్యుత రామరాజు, సీరం సత్యనారాయణ, నాగిడి కనకారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బిజెపి అనుబంధ విభాగాలకు జిల్లా అధ్యక్షులు నియామకం

బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 30:**భారతీయ జనతా పార్టీ అనుబంధ విభాగాలైన మహిళా మోర్చా, కిసాన్ మోర్చా, బి సి మోర్చా, ఎస్ సి మోర్చా, మైనారిటీ మోర్చాల జిల్లా అధ్యక్షుల నియామకం చేసామని బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర తెలిపారు. భారతీయ జనతా పార్టీ ని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసి ఎక్కువ మంది పార్టీ కార్యకర్తలను ప్రజా ప్రతినిధులుగా తయారు చేయడమే లక్ష్యంగా జిల్లాలోని అన్ని మండలాలలో పార్టీ క్యాడర్ తో కలిసి పర్యటిస్తున్నమన్నారు. గ్రామాలలో ప్రజాదరణ, జాతీయ భావజాలాన్ని కలిగిన వ్యక్తులను పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తల గెలుపే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. ముందుగా 5 మోర్చాలకు సంబంధించి జిల్లా అధ్యక్షులను నియమించామన్నారు. మిగిలిన రెండు మోర్చాల అధ్యక్షులను త్వరలో నియమిస్తానన్నారు. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు గా పాలడుగుల శ్రీవిద్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గా పేపకాయల కాశీ, బిసి మోర్చా జిల్లా అధ్యక్షులు గా మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్, ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు గా తగరం సురేష్ బాబు, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు గా రాజేష్ కుమార్ జైన్ లను నియమించమన్నారు. పార్టీ మోర్చాలకు సంబంధించిన జిల్లా అధ్యక్షులు జిల్లాలో పర్యటనలు చేసి వారి మోర్చాలకు సంబంధించిన కమిటీలను నియమించి క్షేత్ర స్థాయిలో పార్టీ అభివృద్ధే ధ్యేయంగా కృషి చేయాలన్నారు.ది

## ఏఎస్ఓ జోడాల వెంకట్ చొరవతో వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం



**తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 30:**ఏఎస్ఓ జోడాల వెంకట్ ఆధ్వర్యంలో పెద్దేవం గ్రామానికి చెందిన జవ్వాది గంగా భవానికి ప్రమాదవశాత్తు రెండు కాళ్లు విరిగాయి. ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం జోడాల వెంకటేశ్వరరావు వాట్సాప్ స్టేటస్ ద్వారా తెలుసుకొని లేఖరి రవి కృష్ణ 2 వేలు, జొన్నకూటి సుధాకర్ 1000 రూపాయలు, నాగాంజనేయులు 1000 రూపాయలు ఇచ్చారు. అదేవిధంగా స్నేహితులు తదితరులు అందించిన మొత్తం 11,500 రూపాయలను రాజమండ్రి విజయ హాస్పిటల్లో కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోడాల వెంకట్, రమాదేవి దంపతులు, దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ప్రత్తిపాటి నాగరాజు, కిషోర్ లు పాల్గొన్నారు.

# రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం





### 130 మందికి వైద్య సేవలు

**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 30:**రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల అధ్వర్యంలో సిరిగిందలపాడు లో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు. ఈ వైద్య శిబిరం లో డాక్టర్ తలారి వెంకట సుబ్బారావు , డాక్టర్ పోతుల రామారావు , డాక్టర్ దాసరి ఉమా మహేష్ పాల్గొని సుమార130 మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు.అవసరం అయిన వారికి 55 మందికి రక్తపరీక్షలు,8 మందికి థైరాయిడ్ పరీక్షలు 3 ఇ.సి.జి లు ,ఒక్కరికీ ఎక్స్ రే , 8 ,మందికి ఫిజియథెరపీ లు చేసినట్లు స్వామీజి తెలిపారు. .రామ కృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణ మిషన్ క్యాంపు ఇన్చార్జి స్వామి లోకమయానందా కోరారు..రోగులకు, సహాయకులు కు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.ఈ వైద్యశిబిరంలో రామక్రిష్ణ మిషన్ సిబ్బంధి , రామక్రిష్ణ మిషన్ వైద్య సేవల సమన్వయ కర్త కానుమెను శ్రీనివాస్,వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు పాల్గొన్నారు.

## రైతులు కోతలు వాయిదా వేసుకోండి



జగ్గంపేట వ్యవసాయ అధికారి నరసింహం

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 30:** దిత్వా తుఫాను వల్ల వర్షాలు పడే అవకాశం ఉన్న దృష్ట్యా రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలని జగ్గంపేట వ్యవసాయ అధికారి ఎస్.నరసింహం సూచించారు. ఆదివారం ఆయన జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో రైతులను కలిసి తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఇప్పటివరకు తొలకరిలో వేసిన 10,230 ఎకరాలకు గాను 7270 ఎకరాల వరకు కోతలు అయ్యాయన్నారు. రానున్న మూడు రోజుల్లో వర్షాలు అధికంగా ఉంటాయని రైతులు కోతలు, ఆకుమళ్లు తయారు చేసుకోవడం వాయిదా వేసుకోవాలని సూచించారు. కళ్లాల్లో ఆరబెట్టుకున్న ధాన్యాన్ని ఎత్తైన ప్రదేశాల్లో నిల్వ చేసుకోవాలన్నారు. ధాన్యం తడిసిపోకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## చిన్నారుల సృజనాత్మకతతో ముగిసిన గోదావరి బాలోత్సవం






విజేతలకు బహుమతుల ప్రదానం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ,నవంబర్ 30:**అబ్బురపర్చిన చిన్నారుల వివిధ రకాల వేషదారణలు..ఉర్రూతలూగించేలా జానపద నృత్యాలు చిన్నారుల్లో నిబిడీకృతమై శాస్త్ర సాంకేతికపరమైన ప్రయోగాలు, కోలాటాల మధ్య గోదావరి బాలోత్సవం ఆదివారం ఘనంగా ముగిసింది. శనివారం ప్రారంభమైన గోదావరి బాలోత్సవంలో పాల్గొన్న చిన్నారులు వివిధ రంగాల వారీగా తమలో ఉన్న సృజనాత్మకత ప్రదర్శించారు. ఈ ఉత్సవంలో పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. గోదావరి బాలోత్సవంలో తమ ప్రతిభను చాటు కునేందుకు చిన్నారులు క్లాసికల్ డాన్స్, సైన్సు ప్రయోగాలు, గణిత ఫజిల్స్, జానపద నృత్యాలు, కోలాటం, లఘునాటికలు, జానపద, దేశభక్తి గీతాలాపన, విచిత్ర వేషదారణలు, బుర్రకథలతోపాటు, కార్టూన్లు, మట్టితో బొమ్మలు తయారీ, చిత్రలేఖనం పోటీల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివారం సెలవు రోజు కావడంతో చిన్నారులు, వారి తల్లీదండ్రుల, ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొనడంతో ఎస్కెవిటి డిగ్రీ కళాశాల ఆవరణ పండగ వాతావరణం మధ్య గోదావరి బాలోత్సవం ఘనంగా ముగిసింది.

విజేతలకు బహుమతుల ప్రదానం

గత రెండు రోజులుగా నిర్వహించిన గోదావరి బాలోత్సవంలో చిన్నారులకు వివిధ రంగాల వారిగా జూనీయర్స్, సీనీయర్స్ విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనీయన్ బ్యాంకు రీజనల్ హెడ్ ఎ.విశ్వేశ్వరరావు, ఎల్ఐసి సీనీయర్ డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహూ, ఆపుస్మా జిల్లా కార్యదర్శి పి.కళ్యాణ్ రెడ్డి, ఇండియన్ నేవి కెప్టెన్, ప్రముఖ చిత్రకారులు దామెర్ల రామారావు మనవుడు డెన్నిస్ దామెర్ల, స్వామి యాడ్స్ అధినేత జి. భాస్కర్, అమరావతి బాలోత్సవం ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.క్రాంతి కుమార్, గోదావరి బాలోత్సవం ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.తులసి, గోదావరి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి దాసరి సాయిబాబా, ఎస్టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎ.షరీఫ్, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు కోలా సత్యనారాయణ, తదితరులు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎల్ఐసి సీనీయర్ డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహూ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు, కళారంగాలపట్ల ఆసక్తినీ పెంచు కోవాలన్నారు. అందుకు గోదావరి బాలోత్సవం దోహదం చేస్తుందన్నారు. పాఠశాలల యాజమాన్యాలు సైతం విద్యతోపాటు, విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం ఆర్గనైజర్స్ నవీనకుమారి, ఆనంద్, వినోద్, పట్నాయక్, మురళి, అంజలి, గొల్లపల్లి సత్యనారాయణ, బుద్ధా శ్రీcవాస్, విజరుబాబు, రాజేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ పొందిన ప్రసాద్ కు ఘన సత్కారం




**తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 30:** అన్నదేవరపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(మెయిన్)లో పి.ఎస్.హెచ్.ఎం గా పనిచేస్తున్న గెడ్డం దైవ వర కృప ప్రసాద్ పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఇటీవల జూన్ లో జరిగిన బదిలీలలో ఆయన ఉద్యోగోన్నతి మీద ప్రస్తుత పాఠశాలకు రావడం జరిగింది. కార్యక్రమంలో ప్రసాద్ దంపతులను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండలానికి చెందిన పలు పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొని ఆయనను సత్కరించటం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారులు నెహ్రూ, బాలామణి పాఠశాలలో ఆయన చేసిన అభివృద్ధి పనులను కొనియాడారు. కార్యక్రమంలో ఎం.ఆర్.సి సిబ్బందితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు జి.రాజారత్నం, కె.ప్రసన్నకుమార్, బి.శంకరరావు, ఈ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడమే మానవత లక్ష్యం-సర్పంచ్ లక్ష్మణరావు



**కొవ్వూరు, పెన్ పవర్, నవంబర్ 30:**చిడిపి గ్రామానికి చెందిన ఎక్కిశెట్టి మోహన్ కు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో కాలు విరిగి, సర్జరీ జరిగింది. మెడిసిన్, వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న అతనికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున 6 వేల రూపాయల ఆర్థిక సాయం చేయడమైనదని సంస్థ అధ్యక్షుడు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటిబొట్టునైనా తుడవాలన్నదే మానవత ధ్యేయమని అన్నారు. సంస్థ అధిక మొత్తం విద్య, వైద్య సేవల కోసం ఖర్చు పెడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పాలడుగుల లక్ష్మణరావు మాట్లాడుతూ కష్టాల్లోనూ, ఆపదలోనూ ఉన్నవారు మానవతను ఆశ్రయిస్తే తగు సహాయం చేస్తామని అన్నారు. సంస్థ ఫౌండర్ రామచంద్రా రెడ్డి ఆశయాల మేరకు మానవులకు సేవ చేయడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సనపల రాజశేఖర్, అప్పన వీర హనుమంతురావు, కొప్పాక వెంకటేశ్వరరావు, సాయన సుబ్బారావు, ప్రత్తిపాటి అబెద్నెగో, ఉండ్రాజవపు బంగారుబాబు తదిరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములు ఇరుముళ్ళు



**వై రామవరం, పెన్ పవర్, నవంబర్ 30:** గురు స్వామి గురుమూర్తి ఆధ్వర్యంలో స్వాములకు ఇరుముళ్ళు కార్యక్రమం ఘనంగానే నిర్వహించారు. 45 రోజులు కఠిన ఆచార నియమాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన స్వాములు ఆదివారం ఇరుముళ్ళు కార్యక్రమాలు నిర్వహించారు. వై.రామవరం నుండి శబరిమలైకు స్వాములు ప్రయాణమయ్యారని కుటుంబ సభ్యులు తెలిపారు.

# చేగుంట పట్టణ ప్రజలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి, డిష్ రమ్యరాజు



**హైదరాబాద్ పెన్ పవర్:** చేగుంట గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న ప్రక్రియలో భాగంగా, ఆదివారం నాడు సర్పంచ్ రిజర్వేషన్లలో బిసి మహిళా రిజర్వ్ స్థానం కావడంతో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చేగుంట పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డిష్ రాజు, సతీమణి దుంపల డిష్ రమ్యరాజ్ ఆదివారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా, రమ్య రాజు మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆశీస్సులతో చేగుంట అభివృద్ధి చెందాలి అంటే ఎంతో కష్టపడే వ్యక్తి కావాలి కాబట్టి, నన్ను గెలిపిస్తే ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరి మాటను విని వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తాను, సమాజ సేవకురాలుగా ప్రజలతో మమేకమై నీతి నిజాయితీతో సత్యంగా అభివృద్ధి చేస్తాను, చేగుంట పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతానని,

గ్రామాభివృద్ధికి నిరంతరం సేవలు అందిస్తానని రమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు మరియు మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు అలీ, ఆరిఫ్, అన్నం రవి, సంపత్, యాదగిరి, శ్రీను, దశరథ,

బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఎన్నిక.

అధ్యక్షులుగా తౌడోజు బిక్షమయ్య



**హైదరాబాద్ పెన్ పవర్:** టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నూతన కమిటీ అధ్యక్షునిగా తౌడోజు బిక్షమయ్యను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నుకొని, ప్రధాన కార్యదర్శిగా నోముల భాస్కరాచారి, గత కార్యవర్గ కమిటీని కొనసాగించారు. ఎన్నికైన కమిటీ సభ్యులు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో టేకులపల్లి విశ్వబ్రాహ్మణులు...ధర్మపురి వీర బ్రహ్మాచారి, చంద్రగిరి రాధాకృష్ణ, కట్టుకోజ్వాల సురేష్ , చిలకమర్రి రామకృష్ణ, అన్నవరపు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి బ్రహ్మాచారి, ఉరిమెల్ల యాదాచారి, ఆకారపు స్వప్న, గుంతోజు కృష్ణ, వజ్రాల పరిపూర్ణ చారి, మోత్కూరి రామాచారి, గజ్జల రామ్మోహన్ చారి, వెనగంటి రవీందర్, బౌరోజు బిక్షమయ్య, పంతంగి శ్రీను,నోముల భానుచందర్ ,పర్వతపు ఉపేంద్ర చారి ,గజ్జల శ్రీరామ్మూర్తి తోడోజు వెంకన్న,రాపాక జగన్, గజ్జల శంకరాచారి, మోత్కూరి సతీష్, ఉరిమెళ్ళ భరత్, రాపాక వాసు,ఉరిమెళ్ళ భరత్, చిలకమర్రి రామ్ బ్రహ్మాచారి, శంకరాచారి, హయగ్రీవ చారి, అక్కినపల్లి యాకంబ్రచారి, రాపాక వాసు, గద్దోజు రమేష్, కాగితాల వెంకటరమణ, వీరాచారి, బ్రహ్మయ్య, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.




**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని కోడిపుంజుల వాగు గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం తనిఖీ చేశారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలను అమలు చేయకూడదని అన్నారు. విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ తెరిచి, ఆ అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల అవసరాల నిమిత్తం కొత్త బ్యాంకు అకౌంట్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఆయా బ్యాంకులు వెంటనే అకౌంట్ ఓపెన్ చేసేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# చెమట చుక్కలకు తర్ఫీదుపై అవగాహనా సదస్సు...




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ అండ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఐఆర్ఎస్ ఆదేశానుసారం ఆదివారం న ఆర్.సి.ఓ.ఎ క్లబ్, రుద్రంపూర్ నందు చెమట చుక్కలకు తర్ఫీదుపై అవగాహనా సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం అయినది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ అండ్ డైరెక్టర్ . ఎన్.బలరాం ఐఆర్ఎస్ విచ్చేసి ప్రారంభించారు. విశిష్ట అతిథులుగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ%డ%ఎం) ఎం. తిరుమల రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్య మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ఉత్తర్వుల మేరకు మొదటి సరిగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం చేతుల మీదగా సింగరేణి సంస్థ లో ప్రారంభించబడినది మన సింగరేణి సంస్థ నందు పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగస్తుల పిల్లలకు సమీప యువతకు చెమట చుక్కలకు తర్ఫీదుదేశ విదేశాలలో విద్యా ఉపాధి అవకాశాలపై అవగాహనా సదస్సు కార్యక్రమము ను ప్రారంభిస్తున్నామని, చెమట చుక్కలకు తర్ఫీదు అనేది సింగరేణి సంస్థ తమ ఉద్యోగుల పిల్లలు స్థానిక యువత కోసం ప్రారంభించిన ఒక వినూత్న పథకం. ఈ పథకం దేశం విదేశాలలో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల గురించి అవగాహన కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పేరు చెమట చుక్కల శ్రమను సూచిస్తుంది, ఇది సింగరేణి కార్మికుల శ్రమకు ప్రతిరూపంగా నిలుస్తుందని దీని ముఖ్య లక్ష్యం యువతకు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం అని సింగరేణి ఉద్యోగుల పిల్లలు సింగరేణి ప్రాంతంలోని స్థానిక యువత కు ముఖ్యంగా కోల్ బెల్ట్ ప్రాంతంలోని సింగరేణి విస్తరించి ఉన్న ప్రాంతాల వారికీ అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ పథకం జనవరి 05 2025లో ఈ పథకాన్ని ఈ పథకాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆవిష్కరించారు. సింగరేణి విస్తరించి ఉన్న కోల్ బెల్ట్ ప్రాంతంలోని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, స్థానిక యువతకు దేశ, విదేశాల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి వారిని మంచి స్థానాల్లో నిలిపేలా ప్రోత్సహించేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు చెమట చుక్కలకు తర్ఫీదు పేరిట సింగరేణి యాజమాన్యం ఈ పథకానికి రూపకల్పన చేసినట్టు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ నా కార్యక్రమం సంస్థ చైర్మన్ చేతుల మీదుగా సింగరేణిలో మొదటిగా కొత్తగూడెం ఏరియా నందు నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు జిఎం (పర్సనల్ ) జి.వి కిరణ్ కుమార్, ఎస్.ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, డిజిఎం (ఈ%డ%ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, కార్పొరేట్ నుండి డి.జి.ఎం (పర్సనల్) బి.శివకేశవరావు, సీనియర్ పిఓ మజ్జి మురళి, ఫైనాన్స్ మేనేజర్ ఎం రమేష్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నాటినుండి నేటి వరకు స్వచ్ఛంద సేవ ఆయన పరమావధి..!

**నాటు రాయి అనూషను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆదరించండి...!!**

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలక్షన్ నోటిఫికేషన్ లో భాగంగా నరసింహపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నాటు రాయి అనూషను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాము.ఆనాటి నుంచి ఈనాటి వరకు ఎంతోమంది నాయకుల ఎన్నో పార్టీలు మారిన తనను చిన్నచూపు చూసిన అలాంటి అవమానాలను తట్టుకొని కాంగ్రెస్ జెండాను తన భుజస్కందాల మీద మోస్తూ నరసింహపురం గ్రామంలో వాళ్ళు చిన్నతనం నుంచి ఎదురుకుంటున్న సమస్యను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమాచారాన్ని గ్రామ సమస్యను వివరించడంలో ప్రముఖ పాత్ర వహించాడు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని మేడంతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండి తన స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవలు అందిస్తున్నారు. అంతేకాకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటూ తనకు తోచిన సహాయం చేస్తూ ఇప్పటివరకు ఏపదవులను ఆశించకుండా కాంగ్రెస్ పార్టీని నమ్మి కన్న తల్లికి కన్న బిడ్డలు ఎలానో కాంగ్రెస్ పార్టీ అలా అంటూ ఒక స్వచ్ఛంద సేవా సంస్థలు పెట్టి బీదవారికి అలాగే కుటుంబ పరిస్థితుల ప్రభావం వల్ల జీవనం సాగించలేని వారికి స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా తమ సేవలను అందిస్తూ అలాగే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తూ అందరి హృదయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక



స్థానాన్ని ఏర్పరచుకున్న ఒకే ఒక్క యువ నాయకుడు నాటురాయి వెంకట్రావు ఈ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం పెట్టి తన భార్య నాటు రాయి అనూషను వార్డ్ మెంబర్ గా బలపరచడం జరిగింది కనుక మీ అమూల్యమైన ఓటును వేసి ఆశీర్వదించి బలపరిచి అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థన.

# పలమనేరు ఏపీఎన్జీజీఓ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**హైదరాబాద్ పెన్ పవర్:** పలమనేరు తాలూకా ఏపీఎన్జీజీఓస్ సంఘం ఎన్నికలు ఆదివారం పలమనేరు ఎన్జీఓ హోంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో కె. ఆనందబాబు, మండల ప్రజా పరిషత్ బైరెడిపల్లెలో పరిపాలనాధికారిగా పనిచేస్తూ, వరుసగా 5వసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, కార్యదర్శిగా పిహెచ్సి%-%పతికొండలో హెల్త్ సూపర్వైజర్ ఎం. జయమ్మ ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షుడిగా పంచాయతీ కార్యదర్శి బి.ఎస్. మోహనరాం ప్రసాద్, ఉపాధ్యక్షులుగా లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎన్. సురేష్, సెరికల్చర్ సీనియర్ అసిస్టెంట్ ఎన్. ప్రభాకర్, సబ్ ట్రెజరీ జూనియర్ అకౌంటెంట్ ఆర్. రాజ శేఖర్ ఎన్నికయ్యారు.

మహిళా ఉపాధ్యక్షురాలిగా పిహెచ్సి%-%కొలమాసనపల్లి లో ఏఎన్ఎం%-%ఎంపీహెచ్డబ్ల్యూఈ నాగేశ్వరమ్మ ఎన్నికయ్యారు. కోశాధికారి గా ఇరిగేషన్ సబ్డివిజన్ లో ఎటీవో పి. శ్రీనివాసులు ఎంపికయ్యారు.సంయుక్త కార్యదర్శులుగా పంచాయతీ అభివృద్ధి అధికారి ఎస్. హరి, వార్డ్ అడ్మిన్ సెక్రటరీ ఆర్. జలంధర్ నాయుడు, వి.కోట ఇంజినీరింగ్ అసిస్టెంట్ పి. జ్ఞానేశ్వర్ ఎన్నికయ్యారు.మహిళా సంయుక్త కార్యదర్శిగా గంగవరం%-%2లో ఏఎన్ఎం ఎన్. ఎన్ వల్లెమ్మ ఎన్నికయ్యారు.



ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగావెల్ఫర్ సహాయకుకు పి. రమణ (కుర్మాయి%-%పలమనేరు), పీడీవో టి. సురేష్ బాబ (తీర్థం%-%బైరెడిపల్లి),సీనియర్ అసిస్టెంట్ కె. వినయ్ కుమార్ (ఎంపిపి%-%వి.కొట),పీడీవో వర్ధని రాజు (గంగవరం),పంచాయతీ సెక్రటరీ ఈ. గణేశ్ (పెద్దచల్లారి గుంట పి.ఎస్%-%బైరెడిపల్లి),వెల్ఫర్ అసిస్టెంట్ ఎ. చిన్నప్పయ్య (కల్లుపల్లి%-%గంగవరం మండలం),, ఎంపిహెచెస్ జి. మధు (పిహెచ్సి%-%కొలమాసనపల్లి), టైపిస్ట్ పీ. పురుషోత్తం(పిఆర్ఐ%-%ఎస్డీ%-%పలమనేరు),విలేజ్ సర్వేయర్ పీ. వెంకట్రమణ (బోయచిన్నాగనపల్లి%-%వి.కోట) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**మహిళా ఉద్యోగుల సమస్యల కోసం ప్రత్యేక మహిళా మహిళా విభాగం ఏర్పాటు:**

మహిళా విభాగం చైర్పర్సన్గా పిహెచ్సి%-%బైరెడిపల్లెలో ఎంపీ హెచ్ఏ గా పనిచేస్తున్న ఎన్. జయ ప్రభావతి ఎన్నికయ్యారు. కో%-%చైర్పర్సన్గా ఎంపిపి%-%పలమనేరు లో టైపిస్ట్ ఏ.సి. ఉషారాణి, వైస్%-%చైర్పర్సన్గా పశు పత్తూరు %-%గంగవరం పరిధిలో ఏఎన్ఎం, ఏ. విజయలక్ష్మి,మరియు ఆర్ఎస్కే%-%కలగటూరులోని ఏహెచ్ఏ కె. దేవనాయకి .కన్వీనర్గా గంగవరం%-%3లో ఏఎన్ఎం, కె. సుజాత ఎన్నికయ్యారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికిజిల్లా సైనిక సంక్షేమ అధికారి మరియు జిల్లా సంఘం అధ్యక్షులు కె.వి. రాఘవులు, జిల్లా కార్యదర్శి కె. రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతియాదవ్ స్వయంగా హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు.పుంగనూరు ఏపీఎన్జీజీఓస్ అసోసియేషన్ అధ్యక్షుడు అలీఖాన్ ఎన్నికల అధికారి గా, సహాయ ఎన్నికల అధికారి సురేష్ బాబు వ్యవహరించారు.గెజిటెడ్, నాన్ గెజిటెడ్ పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరై సంఘానికి తమ మద్దతును ప్రకటించారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల సాధనకే కొత్త కార్యవర్గం కట్టుబడి ఉందని అధ్యక్షుడు ఆనందబాబు తెలిపారు.

# గుంతల రోడ్లకు కొత్త పరిష్కారం.. రోటి తినేలోగానే రోడ్ల మరమ్మతులు పూర్తి!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో రోడ్ల మరమ్మతులకు కొత్త టెక్నాలజీని వాడుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఈ కొత్త సాంకేతికత వల్ల మంచి ఫలితాలు వచ్చినట్లు చెబుతున్నారు. దీంతో రాష్ట్రంలో సమస్యగా మారిన రోడ్ల గుంతలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని అంటున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి చాలావరకు రోడ్లు గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రోడ్ల మరమ్మతులను పూర్తి చేయాలని ప్రజల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ వచ్చింది. గత ఏడాది రోడ్ల మరమ్మతులకు దాదాపు 800 కోట్ల రూపాయలను ప్రభుత్వం వెచ్చించింది. దీంతో కొన్ని రోడ్లు బాగుపడ్డాయని ప్రజలు ఊపిరిపీల్చుకోగానే మళ్లీ వర్షాకాలం రావడం, యథావిధిగా రోడ్లు గుంతలు పడటంతో కష్టాలు మొదటికి వస్తున్నాయి. దీంతో రోడ్ల గుంతలకు శాశ్వత పరిష్కారం చూపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు.గుంతల రహదారుల వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు సరిగా లేకపోవడం వల్ల వాహనాలు తరచూ అదుపు తప్పడం, ప్రమాదాలు జరగడం పరిపాటిగా మారింది. దీంతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మరెందరో గాయపడుతున్నారు. దీంతో కలవరం చెందిన కేంద్ర రహదారి పరిశోధన సంస్థ (సీఆర్ఆర్ఐ) సీనియర్ ముఖ్య శాస్త్రవేత్త సతీష్ పాండే కొత్త టెక్నాలజీతో రోడ్ల గుంతలు పూడ్చే పద్ధతిని కనుగొన్నారు. దీనివల్ల రోడ్లపై గుంతలను నిమిషాల్లోనే పూర్తి చేయొచ్చు. ఈ విధానం వల్ల త్వరగా పాడేయ్యే అవకాశం కూడా ఉండదని అంటున్నారు. ఎకోఫిక్స్ పేరుతో తీసుకువచ్చిన ఈ కొత్త టెక్నాలజీతో రోటి తినేలోగా రోడ్డు మరమ్మతులు పూర్తి చేయొచ్చని శాస్త్రవేత్త సతీష్ పాండే చెప్పారు.

ఉక్కు వ్యర్థాలను ప్రాసెస్ చేసి తయారు చేసే ఎకోఫిక్స్ తో రోడ్లు ధ్రుడంగా తయారయ్యే అవకాశం ఉందంటున్నారు. స్టీల్ ప్లాంట్లలో వచ్చే వ్యర్థాలను ఉపయోగించి వెంటనే వాడగలిగే విధంగా ఈ ఎకోఫిక్స్‌ను డాక్టర్ సతీష్ పాండే తయారు చేశారు. ఉక్కు వ్యర్థాలను ప్రాసెస్ చేసి, వాటికి ఓ ప్రత్యేక పాలిమరిక్ బైండర్ను కలుపుతారు. దాంతో అది బాగా రోడ్డుకు అతుక్కుని, నీటిని తట్టుకుని, దీర్ఘ కాలం వరకు మన్నుతుంది. దీనికి అయ్యే ఖర్చు 10 నుంచి 20 శాతం తక్కువ, మన్నిక ఎక్కువని శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ పాండే వివరించారు. కర్ణాటకలోని 141వ నంబరు రాష్ట్ర రహదారిపై గుంతలను ఎకోఫిక్స్‌తో విజయవంతంగా పూడ్చి చూపించారు.

గుంతల్లో నీళ్లు తీయకుండానే రోడ్డుకు మరమ్మతులు చేసి వెంటనే ట్రాఫిక్ పునరుద్ధరించడంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎస్ఐఆర్–సీఆర్ఆర్ఐతో ఒప్పందం కుదుర్చుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో ఒకే రోజు 3,400 గుంతల్ని ఈ విధానంతో పూడ్చారు. ఇప్పటికే ఈ విధానాన్ని రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా చూపించారు. ఏపీలో ఆర్అండ్ బీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో రాజధాని అమరావతి ప్రాంతంలో గుంతలను ఎకోఫిక్స్ తో పూడ్చిచూపించారు. ఈ క్రమంలో విశాఖ స్టీల్ ప్లాంటులో ఉన్న దాదాపు 20 నుంచి 30 టన్నుల వ్యర్థాలను దీనికి ఇచ్చేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది.

# భోగాపురం విమానాశ్రయం సిద్ధం.. ప్రారంభం ఎప్పుడంటే?

**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖ సమీపంలో నిర్మిస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం దాదాపు పూర్తి కావొచ్చింది. ఈ నెలాఖరులోగా టెస్ట్ ఫ్లైట్ కు సిద్ధమయ్యేలా పూర్తి చేస్తున్నారు. ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం వచ్చే ఏడాది జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయం నిర్మాణాలు పూర్తికావాల్సివుంది. అయితే ప్రభుత్వ ప్రత్యక్ష పర్యవేక్షణ, కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహననాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపడంతో ఎయిర్ పోర్టు పనులు పరుగులు తీస్తున్నాయి. గడువు ముందే పనులు పూర్తి చేయాలని పట్టుదల ప్రదర్శిస్తుండటంతో డిసెంబరు నెలాఖరు నాటికి విమానాశ్రయ నిర్మాణం కొలిక్కి వచ్చే పరిస్థితి ఉందని అంటున్నారు.ప్రస్తుతం విమానాశ్రయ పనులు 92 శాతం మేర పూర్తయ్యాయని ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు ప్రతి 15 రోజులకు ఒకసారి భోగాపురం వస్తూ పనులను పర్యవేక్షిస్తున్నారు. అంతేకాకుండా జూన్ లో విమానాశ్రయాన్ని ప్రారంభించాలని, అప్పటి నుంచి భోగాపురం విమానాశ్రయానికి విమానాలు రాకపోకలకు వీలుగా విమానయాన సంస్థలతో చర్చలు కూడా మొదలుపెట్టారని అంటున్నారు. విశాఖలో ఈ నెలలో జరిగిన పెట్టుబడుల సదస్సులో అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో టూరిజం, హోటల్స్ రంగాలకు సంబంధించిన చాలా సంస్థలు ముందుకు వచ్చాయి. దీంతో ప్రస్తుతం ఉత్సాహంతో పనులు జరుగుతున్నాయి. మిగిలిన 8 శాతం పనులు పూర్తి చేసి టెస్ట్ రైడ్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.విభజన హామీల్లో భాగంగా ఏపీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కేంద్రం మంజూరు చేసింది. దీనిని ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేయాలని 2014-19 మధ్య కాలంలోనే సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న విశాఖ విమానాశ్రయం రక్షణ శాఖ పరిధిలో నడుస్తోంది. దీంతో ప్రయాణికుల కోసం భోగాపురంలో విమానాశ్రయం నిర్మించాలని 2019 ఫిబ్రవరిలో చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో శంకుస్థాపన



చేశారు. పనులు ప్రారంభమైన కొద్దినెలలకే ఆయన పదవీకాలం పూర్తయింది. దీంతో కొన్నాళ్లు విమానాశ్రయం నిర్మాణం నిలిచిపోయింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం.. భోగాపురం విమానాశ్రయ నిర్మాణ ప్రతిపాదనను కొద్ది మార్పులతో 2023లో తిరిగి ప్రారంభించింది. 2023 మేలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ శంకుస్థాపన చేయగా, 2024 మేలో జరిగిన ఎన్నికల్లో ఆయన ప్రభుత్వం దిగిపోయింది.దీంతో 2024లో అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు భోగాపురం విమానాశ్రయాన్ని ప్రత్యేక శ్రద్ధతో తిరిగి పనులు ప్రారంభించారు. గత 15 నెలల నుంచి పనులు చకచకా జరుగుతుండటం, కేంద్ర పౌరవిమానయాన మంత్రి రామ్మోహననాయుడు కూడా ఈ ప్రాంతం వారే కావడంతో భోగాపురం నులు తిరిగి ఊపందుకున్నాయి. అదేసమయంలో కాంట్రాక్టు సంస్థ జీఎంఆర్ అధినేత మల్లికార్జున రావు కూడా ఇదే ప్రాంతీయుడు కావడంతో ఆ సంస్థ కూడా విమానాశ్రయ నిర్మాణంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. కాగా, ఈ విమానాశ్రయానికి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇక ఈ విమానాశ్రయంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యంత పొడవైన రన్ వేను నిర్మిస్తున్నారు. మొత్తం 3.8 కిలోమీటర్ల పొడవైన రన్ వే దాదాపు 99 శాతం పూర్తయింది. అదేవిధంగా ట్యాక్సీ వే 98 శాతం, టెర్మినల్ 90 శాతం, ఏసీటీ టవర్ 72 శాతం పూర్తయ్యాయి.

# హైదరాబాద్ లో భారీ సైబర్ మోసం.. ఎన్ని కోట్లంటే..!

**హైదరాబాద్ పెన్ పవర్:** గత కొంతకాలంగా ప్రజలకు అత్యంత తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్న అంశాల్లో సైబర్ నేరం ఒకటనే సంగతి తెలిసిందే. ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారు. వీటిని ఆపేందుకు ప్రభుత్వాలు, పోలీసు యంత్రాంగం ఎన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకున్నా ఏదో ఒకమూల ప్రజలు ఈ సైబర్ నేరాల బారిన పడుతూనే ఉన్నారు. ఈ క్రమంలో తాజాగా హైదరాబాద్ లో భారీ సైబర్ మోసం వెలుగు చూసింది.అవును... ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా, అలసత్వం వహించినా సైబర్ నేరగాళ్లు గోతికాడ నక్కలా కాసుకుని కూర్చుంటున్నారు.. వెంటనే పని మొదలుపెడుతున్నారు. వీరి భారిన ఇప్పటికే ఎంతో మంది పడి, ఆర్థికంగా తీవ్రమంగా నష్టపోగా.. తాజాగా హైదరాబాద్ లోని ఓ డాక్టర్ వారి బారిన పడ్డారు. ఈ సమయంలో... తాజా ఘటన తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద సైబర్ మోసంగా భావిస్తున్నారు!వివరాల్లోకి వెళ్తే... హైదరాబాద్ లోని హబ్సిగూడకు చెందిన ఓ డెంటల్ డాక్టర్ తాజాగా సైబర్ నేరగాళ్ల భారిన పడ్డారు. ఆయనకు ఇటీవల ఫేస్ బుక్ లో ఒక మెసేజ్ వచ్చింది. మోనికా మాధవన్ అనే పేరుతో ఒక మహిళ నుంచి అతనికి ఈ మెసేజ్ వచ్చింది. ఇందులో భాగంగా.. తాను పెళ్లి పేరుతో మోసపోయానని.. కష్టాల్లో ఉన్న తనను ఆదుకోవాలని ఆ మెసేజ్ లో పేర్కొంది.ఈ క్రమంలో.. మాటల్లో మాట కలిపిందో ఏమో కానీ టెలిగ్రామ్ ఐడీతో సంప్రదింపులు జరుపుదామని తెలిపింది. అయితే.. ఆమె నిర్ణయానికి సదరు డెంటల్ డాక్టర్ సమ్మతించడంతో



వారిద్దరి మధ్యా సంభాషణలు పెరిగాయని తెలుస్తోంది. ఈ క్రమంలోనే.. తనకు షేర్ ట్రెడింగ్ లో బాగా అనుభవం ఉందని ఆమె డాక్టర్ కు చెప్పుకొచ్చిందట.

అంతేకాకుండా... విదేశాల్లో ఉన్న స్టాక్ ఎక్స్ చేంజ్ లో పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు వస్తాయంటూ వైద్యుడిని నమ్మించింది. ఈ క్రమంలో తొలుత డాక్టర్ ను నమ్మించేందుకు పెద్ద మొత్తంలో లాభాలు ఆశ చూపెట్టింది. అయితే.. ఆ మొత్తం డబ్బులు విత్ డ్రా చేసుకోవాలంటే ట్యాక్స్ కట్టాలని మొదలుపెట్టింది. ఈ క్రమంలో సుమారు రూ.మూడున్నర కోట్లు కొట్టేసింది.అలా అని ఆ ఒక్కసారితోనే అయిపోయిందనుకుంటే పొరపాటే సుమా! ఇలా రకరకాల కారణాలు చెప్పి, మొత్తం 91 విడతల్లో రూ.14 కోట్లకు పైగా కాజేసింది! దీంతో... తాను మోసపోయానని భావించిన సదరు డాక్టర్... వెంటనే పోలీసులను ఆశ్రయించారు. దీంతో... ఈ వ్యవహారమపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు అన్ని స్కూళ్లకు సెలవు.. ఆంధ్రప్రదేశ్ లో ఈ జిల్లాల్లో హాలిడే ప్రకటించిన ప్రభుత్వం..!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆగస్టు నెల నుంచి ఆంధ్రప్రదేశ్ లో ఏదో ఒక కారణం వల్ల సెలవులు వస్తూనే ఉన్నాయి. ఆగస్టు నెల మొత్తం పండగల వల్ల సెలవులు రాగా.. సెప్టెంబర్ నెలలో వరదల వల్ల స్కూల్ పిల్లలకు ఎన్నో సెలవులు వచ్చాయి. ఇప్పుడు మళ్లీ చలి కాలమైన నవంబర్, డిసెంబర్ నెలల్లో కూడా.. దిత్వా తుఫాన్ వల్ల మరిన్ని సెలవులు రానున్నాయి నైరుతి బంగాళాఖాతం నుంచి.. కొనసాగుతున్న దిత్వా తుపాను గడిచిన 6 గంటల్లో..1 గంటకు 10 కిమీ వేగంతో ఉత్తరం వైపుకు కదులుతుందని.. ఇప్పటికే విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ తుఫాను.. కారైకల్ కి 100 కిమీ, పుదుచ్చేరికి 2000 కిమీ, చెన్నైకి 300 కిమీ దూరంలో కేంద్రీకృతమై ఉందని తెలిపారు.ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా పలు జిల్లాల్లో ఆదివారం, సోమవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు పడనున్నాయి. ఇందువల్ల కొన్ని జిల్లాల్లో రెడ్ అలర్ట్.. ప్రకటించడమే కాకుండా స్కూల్లకు కూడా సోమవారం సెలవులు ప్రకటించారు.

ముఖ్యంగా చెన్నైకి అతి దగ్గరైన తిరుపతి జిల్లాల్లో సోమవారం భారీ వర్షాలు పడునున్న కారణంగా.. తిరుపతిలోని అన్ని స్కూళ్లకు ప్రభుత్వం సెలవులు ప్రకటించనుంది. అంతేకాకుండా నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో కూడా స్కూళ్లకు కాలేజీలకు సెలవులు ఉండనున్నాయి. ఈ మూడు జిల్లాలు కూడా చెన్నై అలానే పాండిచ్చేరికి అతి దగ్గర జిల్లాలు కావడంతో.. వీటిపై వరద ఎఫెక్ట్ ఎక్కువగా ఉండనుంది.

ఇక గాలులు కూడా ఎక్కువగా వీచే అవకాశం ఉండడంతో పిల్లల రక్షణ అలానే వారి ఆరోగ్యపట్ల శ్రద్ధ వల్ల.. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# మావోయిస్టుల్లో లొంగిపోయేది ఎందరు? నేటి బంద్ పిలుపు చెబుతున్నదేంటి?



**హైదరాబాద్ పెన్ పవర్:** మావోయిస్టు పార్టీ గందరగోళ పరిస్థితుల్లో ఉందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. జనవరి 1న సామూహిక లొంగుబాటు ప్రయత్నాలు చేస్తున్న మావోయిస్టు పార్టీ నేతలు.. ఆదివారం ఏజెన్సీ బంద్ కు పిలుపునివ్వడం చర్చనీయాంశం అవుతోంది. మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్కౌంటరుకు నిరసనగా ఆదివారం ఏజెన్సీలో బంద్ పాటించాలని గతంలో మావోయిస్టులు పిలుపునిచ్చారు. అయితే ఈ పిలుపు తర్వాత మావోయిస్టు ఎంఎంసీ కమిటీ నుంచి సామూహిక లొంగుబాటుకు లేఖ విడుదలైంది. ఈ నేపథ్యంలో ఆదివారం బంద్ పిలుపును ఉపసంహరించుకుంటారా? అనే చర్చ జరిగింది. కానీ, మావోయిస్టుల నుంచి అటువంటి ప్రకటన ఏదీ విడుదల కాకపోగా, హిడ్మా ఎన్కౌంటరుగా ప్రతికారంగా దాడులకు తెగబడే అవకాశం ఉందని పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆంధ్రా–ఒడిశా సరిహద్దుల్లో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. ఆపరేషన్ కగార్ తో మావోయిస్టు పార్టీ మనగడే ప్రశ్నార్థకంగా మారింది. వందల మంది మావోయిస్టులు లొంగిపోతున్నారు. మరోవైపు మొండిగా పోరాడుతున్న వారు ఎన్ కౌంటర్లలో హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల కమిటీ తమకు జనవరి 1వ తేదీ వరకు గడువు ఇస్తే, సామూహికంగా లొంగిపోతామని కొద్దిరోజుల క్రితం లేఖ విడుదల చేశాడు. ఒక్కొక్కరు కాకుండా అంతా ఒకేసారి లొంగిపోతామని, అంతవరకు పోలీసు కాల్పులు ఆపాలని కోరారు. అదే సమయంలో తాము కూడా ఎటువంటి కార్యకలాపాలను చేపట్టమని ఆ లేఖలో వెల్లడించారు. ఈ లేఖ వచ్చిన తర్వాత ఏజెన్సీ బంద్ ఉంటుందా? ఉండదా? అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే ఆదివారం ఏజెన్సీలో బంద్ జరుగుతోంది. దీంతో జనవరి 1న లొంగిపోతామనే ప్రకటన మావోయిస్టు పార్టీ నిర్ణయమా? లేక ఎంఎంసీ కమిటీ నిర్ణయమా? అనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే మావోయిస్టులు దళాల వారీగా లొంగిపోతున్నారు. గత నెలలో మావోయిస్టు కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యులైన మల్లోజుల వేణుగోపాలరావు, తక్కెళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న వంటి వారు తమ దళాలు, ఆయుధాలతో సహా లొంగిపోయారు. ఈ క్రమంలోనే మావోయిస్టు అగ్రనేత హిడ్మా సైతం లొంగుబాటు ప్రయత్నాల్లో ఉంటూ తన దళాన్ని విజయవాడలో రహస్యంగా దాచినట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలోనే హిడ్మా ఎన్కౌంటరు, ఆ తర్వాత ఆయన దళం అరెస్టు జరిగినట్లు చెబుతున్నారు. ఈ పరిణామాల తర్వాత లొంగుబాటు దిశగా ప్రకటనలు చేస్తున్న ఎంఎంసీ కమిటీ.. కూడా తన దళం వరకు సామూహిక లొంగుబాటు ప్రయత్నాలు చేస్తోందా? అన్న చర్చ సాగుతోంది. తాజాగా ఏజెన్సీ బంద్ చూస్తుంటే మావోయిస్టుల్లో ఇంకో వర్గం సాయుధ పోరాటానికి మొగ్గుచూపుతున్నట్లే కనిపిస్తుందని పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. అయితే ప్రస్తుతం ఏవోబీలో బంద్ కు పిలుపునిచ్చిన మావోయిస్టులకు ఎవరు సారథ్యం వహిస్తున్నారనేదే ఉత్కంఠ రేపుతోంది. చాలాకాలంగా ఏపీ ఏజెన్సీలో మావోయిస్టుల జాడ లేదని పోలీసులు చెబుతున్నారు. ఇటీవల హిడ్మా ఎన్ కౌంటరుకు ముందే ఛత్తీస్‌గఢ్ నుంచి కొన్ని దళాలు ఇటువైపు వచ్చాయని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో మళ్లీ ఏపీ ఏజెన్సీలో మావోయిస్టులు మాటు వేశారా? అన్న అనుమానాలతో పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఇక హిడ్మా ఎన్కౌంటరుకు నిరసనగా బంద్ పిలుపునివ్వడం, ప్రతికారదాడులు చేస్తామని పోలీసులకు హెచ్చరించడం చూస్తుంటే ఈ ప్రాంతంలో ఎవరైనా పెద్ద నేత తిష్ట వేశారా? అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిని బట్టి చూస్తుంటే జనవరి 1న సాయుధ పోరాటం ముగింపు అంటూ ఏం ఉండదని, ఒక వర్గం మాత్రమే లొంగిపోయే పరిస్థితి ఉందని అంటున్నారు. తాజా పరిణామాలతో మావోయిస్టుల భవిష్యత్తు కార్యాచరణ సస్పెన్స్ గా మారిందని అంటున్నారు.

# షాకింగ్... యూకేలో భారత యువకుడిని కత్తులతో పొడిచి చంపేశారు!



**హైదరాబాద్ పెన్ పవర్:** విదేశాల్లో మృతి చెందిన మరో భారతీయ యువకుడి కథ తాజాగా తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... యూకేలో వోర్ స్టర్ లో నవంబర్ 25న హర్యానాకు చెందిన విజయ్ కుమార్ షియోరాన్ (30) అనే యువకుడిపై గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేశారు! దీంతో.. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానిక అధికారులు తెలిపారు.

అవును... యూకేలో దారుణం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా... భారతీయ యువకుడిపై గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేశారు. ఈ ఘటన ఈ నెల 25న జరగ్గా.. చికిత్స పొందుతూ విజయ్ మృతి చెందాడు. ఈ క్రమంలో ఈ కేసులో ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారిని విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. విజయ్ కుమార్ ఈ ఏడాది ప్రారంభంలో ఉన్నత చదువుల కోసం యూకేకి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అంతకు ముందు అతడు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్ లో ఉద్యోగం చేసేవాడని.. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి, జనవరిలో బ్రిటన్ కు వెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనతో ఆ కుటుంబంలో ఒక్కసారిగా తీవ్ర విషాదం అలుముకుంది. ఈ సందర్భంగా స్పందించిన చర్కి దాద్రి ఎమ్మెల్యే సునీత సత్పాల్ సంగ్వాన్.. ఈ ఘటనపై సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా.. న్యాయం జరిగేలా, నేరస్థులు ఖచ్చితంగా జవాబుదారిగా ఉండేలా.. పారదర్శకంగా, న్యాయంగా, సమయానుకూలంగా దర్యాప్తు జరగాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని భారత్ కు తీసుకురావడానికి ప్రభుత్వ సహాయం కోరారు. మరోవైపు.. బద్రాలో జాగ్రంబాస్ గ్రామంలో నివసిస్తున్న విజయ్ సోదరుడు రవి కుమార్ తక్షణ జోక్యం కోరుతూ విదేశాంగ మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు! ఈ లేఖలో.. విజయ్ తన ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకునే ముందు గతంలో కొచ్చిలో పనిచేసేవాడని తెలిపారు. మద్దతు కోసం కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీలను కూడా సంప్రదించారని తెలుస్తోంది.

**వెస్ట్ మెర్సియా పోలీసుల అధికారిక ప్రకటన!:**
మంగళవారం ఉదయం (నవంబర్ 25) తెల్లవారుజామున 4:15 గంటల ప్రాంతంలో వోరెస్టర్ లోని బార్బోర్న్ రోడ్ లో 30 ఏళ్ల వ్యక్తిని అధికారులు తీవ్ర గాయాలతో కనుగొన్నారని పోలీసులు తెలిపారు. అనంతరం అతన్ని హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా.. ఆయన చికిత్స పొందుతూ మరణించాడని తెలిపారు. ఈ కేసులో ఐదుగురు అనుమానస్తులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

# మూడేళ్లలో ఇంత మార్పా... చాట్ జీపీటీ ప్రభావం ఏ స్థాయిలో అంటే..!




**హైదరాబాద్ పెన్ పవర్:** మూడేళ్ల క్రితం 2022 నవంబర్ 30 వరకూ ఎవరికి ఏ సందేహం వచ్చినా, ఏ విషయం గురించి తెలుసుకోవాలన్నా.. ఆన్ లైన్ వేదికగా మూడు ఆప్షన్స్ ఉండేవి. ఇందులో భాగంగా... ఒకటి గూగుల్ సెర్చ్ లో టైప్ చేయడం.. వీడియో చూసి తెలుసుకోవాలంటే యూట్యూబ్ కి వెళ్లడం.. అలెక్సాలో అడగడం. కానీ ఆ రోజు తర్వాత లెక్కలు మారిపోయాయి. ఆ మూడు ఆప్షన్స్ నూ పక్కకి నెట్టేసింది చాట్ జీపీటీ! అవును... ఇప్పుడు ఆన్ లైన్ ప్రపంచంలో సెర్చింగ్ లో చాట్ జీపీటీ ఎంట్రన్స్ లా మారిపోయింది. 2022 నవంబర్ 30న ప్రవేశపెట్టబడింది శామ్ ఆల్ట్ మన్ కు చెందిన చాట్ జీపీటీ. ఇది ప్రవేశపెట్టబడిన కొన్ని నెలల్లోనే 100 మిలియన్ల (10 కోట్లు) మంది యూజర్స్ కి చేరువైన చాట్ జీపీటీ.. 2025 చివరి నాటికి 800 మిలియన్ల (80 కోట్లు) మంది వినియోగదారులకు చేరింది. ఈ నెంబర్స్ చాలు చాట్ జీపీటీ ప్రభావం గురించి చెప్పడానికి. ఇలా రోజు రోజుకీ యూజర్స్ ని పెంచుకుంటే.. ఈ భూగ్రహం పై అత్యంత విస్తృతంగా ఉపయోగించే యాప్ గా మారిపోయింది! ఈ క్రమంలో దీన్ని అత్యధికంగా అగ్రరాజ్యం అమెరికాలో వినియోగిస్తుండగా.. అనంతరం భారతదేశమే రెండో అతిపెద్ద మార్కెట్ గా నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో బ్రెజిల్, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ ఉన్నాయి. 2025 ప్యూ రీసెర్చ్ సెంటర్ అధ్యయనంలో అమెరికాలో 34% మంది పెద్దలు దీన్ని ఉపయోగించారు. ఇదే క్రమంలో... సిమిలర్ వెబ్ డేటాను ఉపయోగించిన ఒక నివేదిక ప్రకారం... గూగుల్ నుంచి న్యూస్ సైట్ లకు ట్రాఫిక్ 2024 మధ్యలో 2.3 బిలియన్లకు పైగా విజిట్స్ ఉండగా.. 2025 మే నాటి ఆ సంఖ్య 1.7 బిలియన్లకు పడిపోయింది. అదే విధంగా.. జీరో క్లిక్ లతో ముగిసే న్యూస్ లకు సంబంధించిన సెర్చ్ వాటా ఒక సంవత్సర కాలంలో 56% నుంచి 69%కి పెరిగింది. దీనికి కారణం ఏఐ సృష్టించిన స్నాప్ చాట్ ను దాటి చాలా మంది స్క్రోల్ చేయకపోవడమే. అదేవిధంగా... చాట్ జీపీటీ ప్రభావం సెర్చ్ ఇంజిన్ లకు మించి ప్రతిధ్వనించింది. ఇందులో భాగంగా.. అలెక్సా స్పీకర్లు, గూగుల్ హోమ్ వంటి వాయిస్ అసిస్టెంట్ల సంఖ్య కొద్దిగా తగ్గింది. 2025 వాయిస్ సెర్చ్ గణాంకాల సారాంశం ప్రకారం... 12 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో సుమారు 34% మంది స్మార్ట్ స్పీకర్ ను కలిగి ఉన్నారని అంచనా వేయబడింది. ఇది 2023లో 35%గా ఉంది. అయితే దీనికి వురుద్ధంగా యూట్యూబ్ మాత్రం ఇప్పటికీ ఒక పెద్ద సైట్ గానే ఉందని చెబుతున్నారు. దీనికి 2024 నాటికి సుమారు 2.74 బిలియన్ల వినియోగదారులు ఉండగా.. 2010 నుంచి ఆ సంఖ్య క్రమంగా పెరుగుతోందని అంటున్నారు. ఈ క్రమంలో అమెరికాలో టీనేజర్లు సుమారు 90% మంది తాము యూట్యూబ్ ని వినియోగిస్తున్నామని చెబుతున్నారు. వాస్తవానికి చాట్ జీపీటీ లాంచ్ అయిన కొత్తలో.. ఏఐ వల్ల లక్షలాది ఉద్యోగాలు పోతాయని నిపుణులు అంచనా వేశారు. అయితే కొన్ని రంగాల్లో నిజంగానే దీని ప్రభావం మొదలైంది. ఇందులో భాగంగా... వెబ్ డెవలపర్ లు, ట్రాన్స్ లేటర్లు, అమెరికన్ కాలేజీ విద్యార్థుల కోసం ఎస్సేలు రాసే కెన్యా ఫ్రీలాన్సర్లు దీని కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నారని చెబుతున్నారు. ఏది ఏమైనా.. ఇది చాట్ జీపీటీ టైమ్ అని మాత్రం చెప్పొచ్చు!


# వీరి వయసు 22 ఏళ్లు.. వీళ్ల సంస్థ విలువ రూ.80వేల కోట్లు!



**హైదరాబాద్ పెన్ పవర్:** ముగ్గురు స్నేహితులు.. అందులో ఇద్దరు భారత్ నుంచి వెళ్లి అమెరికాలో స్థిరపడిన కుటుంబాలకు చెందిన వారు. వీళ్ల పేర్లు.. సూర్యమిథా, ఆదర్శ్ హిరేమత్, బ్రెండెన్ ఫూడీ. వీళ్లు ముగ్గురు అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో ఉన్న బెల్లార్ మెన్ కాలేజీ ప్రిపరెటరీ స్కూల్లో ఫ్రెండ్స్. అప్పటి నుంచీ వీళ్లది సక్సెస్ ఫుల్ టీమ్. స్కూల్ లో డిబేట్ పోటీలు పెడితే సూర్య – ఆదర్శ్ టీమ్ ఎప్పుడూ ముందుండేది. ఈ క్రమంలో వీరిద్దరికీ బ్రెండెన్ కూడా జత కలిశాడు. అవును... అద్భుతాలు సృష్టించాలంటే బాగా చదువుకోవాల్సిన అవసరమే లేదు! ప్రధానంగా ఎవరిని వారు నమ్ముకోవాలి.. ఎంచుకునే మార్గంపై పట్టు సంపాదించాలి.. టీమ్ వర్క్ పై నమ్మకం పెట్టుకోవాలి. వీళ్లు ముగ్గురూ చేసింది అదే. వాస్తవానికి హైస్కూల్ చదువయ్యాక వీళ్లు ముగ్గురూ వారికి నచ్చిన కోర్సుల్లో జాయిన్ అయ్యారు. ఇందులో భాగంగా... జార్జ్ టౌన్ యూనివర్సిటీలో బ్రెండెన్ ఎకనామిక్స్ చదువుతుంటే.. అదే యూనివర్సిటీలో సూర్యామిథా ఫారిన్ సర్వీస్ కోర్సులో చేరాడు. మరోవైపు హ్యార్వర్డ్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ కోర్సులో చేరాడు ఆదర్శ్. ఇలా ఎవరి అభిరుచికి తగ్గట్లు వాళ్లు కోర్సులు ఎంచుకున్నా.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కచ్చితంగా భవిష్యత్తును శాసించబోతోందని మాత్రం బలంగా నమ్మారు. ఈ క్రమంలో ఒక ఏఐ స్టార్టప్ పెట్టాలని అనుకుని.. అనుకున్నదే తడవుగా రంగంలోకి దిగారు. ఈ క్రమంలోనే "మెర్కోర్" అనే సంస్థను స్థాపించారు. ఇండియాలోని ఐటీ అభ్యర్థులకు ఆన్ లైన్ వేదికగా అమెరికాలో ఉద్యోగాలు చూపించాలన్నది ఈ స్టార్టప్ లక్ష్యం. అయితే ఇక్కడ వీరు రొటీన్ కి భిన్నంగా ఆలోచించింది ఏమిటంటే.. ఇక్కడ అభ్యర్థుల నియామకంలో మనుషులని కాకుండా ఏఐని వాడాలనుకున్నారు. ఈ సమయంలో... ఏఐ అవతార్ లే స్క్రీనింగ్ నుంచి ఇంటర్వ్యూలు, జీతాలు, అభ్యర్థులు ఏ ఉద్యోగానికి సరిపోతారు వంటి అన్ని పనులూ చక్కబెడతాయి. దీనికోసం వాళ్లు చదువు మధ్యలోనే మానేశారు!

అది రిస్క్ అని అనిపించినా... లైఫ్ లో ఏ రిస్కూ తీసుకోకపోవడమే అతి పెద్ద రిస్క్ అనే సిద్ధాంతాన్ని నమ్మినట్లున్నారు! ఇలా తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో ఉద్యోగ నియామకాలను పూర్తి చేసే ఆలోచన పెట్టుబడిదారులకు బాగా నచ్చింది. ఈ నేపథ్యలోనే... ఉబర్ లాంటి కంపెనీకి నిధులు ఇచ్చి, ప్రోత్సహించిన బెంచ్ మార్క్ సంస్థ వీళ్లకీ పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చింది. ఇదే సమయంలో.. మరికొన్ని సంస్థలూ తోడవ్వడంతో వీళ్లకు 30వేల కోట్లు అందాయి. ఇక వాళ్లు వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. తాము ఎంచుకున్న మార్గంలో రిక్రూట్ మెంట్ ఇండస్ట్రీలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి.. ఐదు లక్షల మంది అభ్యర్థులను స్క్రీనింగ్ చేసిన మెర్కోర్ విలువ ఇప్పుడు రూ.80 వేల కోట్లకు చేరుకుంది. దీంతో... 22 ఏళ్ల వయసులోనే వీళ్లు బిలియనీర్స్ గా ఎదిగి.. 23 ఏళ్ల వయసులో ప్రపంచంలో అత్యంత చిన్న వయస్సు బిలియనీర్ గా జుకర్ బర్గ్ పేరిట ఉన్న రికార్డును ఈ ముగ్గురూ బద్దలు కొట్టారు. కేవలం 30 మంది సభ్యులు మాత్రమే ఉన్న ఈ సంస్థకి బ్రెండెన్ సీఈఓగా ఉన్నారు. ఇక ఢిల్లీ నుంచి కాలిఫోర్నియా వెళ్లి స్థిరపడిన కుటుంబానికి చెందిన సూర్యామిథా ఛైర్మన్ గా ఉన్నారు. ఇదే సమయంలో.. కర్ణాటక నుంచి వెళ్లి స్థిరపడిన కుటుంబానికి చెందిన ఆదర్శ్ సీటీవోగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. వీళ్ల సేవలకు రోజుల చొప్పున కాకుండా గంటల చొప్పున ఫీజుని వసూలు చేస్తున్నారు.

# ఫిర్యాదుదారే నిందితుడు.. టీటీడీ నెయ్యి కేసులో ట్విస్టు! మరో 11 మందిపై కేసులు




**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల కల్తీ నెయ్యి కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. డిసెంబరు 15లోగా సుప్రీంకోర్టులో చార్జిషీటు దాఖలు చేయాలన్న టార్గెట్ పెట్టుకున్న సీబీఐ సిట్ కేసు దర్యాప్తులో వేగం పెంచింది. ఇటీవల టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి విచారణ, ఆ తర్వాత అప్పటి ప్రొక్యూర్మెంట్ మేనేజర్ సుబ్రహ్మణ్యం అరెస్టు చేసింది. ఇక తాజాగా టీటీడీలో పనిచేస్తున్న మరో 11 మందికి ఈ కల్తీ వ్యవహారంలో భాగస్వామ్యం ఉందని సిట్ తేల్చింది. ఇందులో కేసు పెట్టిన ఫిర్యాదుదారు కూడా నిందితుడుగా ఆరోపణలు ఎదుర్కోవడం గమనార్హం. టీటీడీలో మొత్తం 12 మంది పాత్ర ఉన్నట్లు సిట్ తేల్చగా, ఇందులో అప్పటి జీఎం సుబ్రహ్మణ్యంను ఇప్పటికే అరెస్టు చేశారు. ఇక మిగిలిన 11 మందిలో ఆరుగురు టీటీడీ అదికారులు కాగా, మిగిలిన వారు టీటీడీ నియమించుకున్న డెయిరీ నిపుణులుగా చెబుతున్నారు. ఈ మొత్తం 11 మంది కల్తీ నెయ్యి వచ్చేందుకు సహకరించారని సిట్ దర్యాప్తులో తేలినట్లు చెబుతున్నారు. కాగా, నెయ్యి కల్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు బయటపెట్టిన వెంటనే, ఈ వ్యవహారంపై విచారణ జరపాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన జీఎం మురళీకృష్ణ కూడా నిందితుడిగానే సిట్ తేల్చడం చర్చనీయాంశమైంది.

కల్తీ నెయ్యి కేసులో ఏ25గా తిరుమల గోడౌన్ కీపర్ ఈశ్వరరెడ్డి, ఏ26గా ప్రొక్యూర్మెంట్ విభాగం పూర్వ సీనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, ఏ27గా తిరుపతి గోడౌన్ ఇన్చార్జి వెంకటనటేశ్ బాబు, ఏ28గా పేరూరి జగదీశ్వరరెడ్డి, ఏ30గా ఫిర్యాదుదారు ప్రళయకావేరి మురళీకృష్ణ, ఏ31గా టీటీడీ గోశాల పూర్వపు డైరెక్టర్ హరినాథరెడ్డి, ఏ32 నుంచి ఏ36 వరకు టీటీడీ టెక్నికల్ ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులుగా నియమించిన డెయిరీ నిపుణులు మల్లం మహేందర్, వి.వెంకట సుబ్రహనియన్, ఎం.విజయభాస్కరరెడ్డి, బత్తుల సురేంద్రనాథ్, కె.జయరాజారావులను గుర్తించారు. కాగా, నిందితుల్లో ఇద్దరు రిటైర్డ్ ఉద్యోగులు ఉండగా, మరొకరి పదవీకాలం నవంబరుతోనే పూర్తయింది.

నిందితులు అంతా కలిసి టీటీడీకి నెయ్యి సరఫరా చేసే డెయిరీలతో కుమ్మక్కై లడ్డూ ప్రసాదంలో కల్తీకి కారణమయ్యారని సిట్ ఆరోపిస్తోంది. ప్రధానంగా టీటీడీకి నెయ్యి సరఫరా చేసే డెయిరీలు టెండర్లలో పాల్గొనేందుకు నిజంగానే అర్హత, సామర్థ్యం ఉందా అన్నది తెలుసుకునేందుకు ఆయా డెయిరీలను టెక్నికల్ టీమ్ తనిఖీ చేసి టీటీడీకి నివేదిక ఇవ్వాల్సివుంటుంది. అయితే టెక్నికల్ టీంలో ఉన్నవారు డెయిరీలను సందర్శించకుండానే తప్పుడు నివేదికలు ఇచ్చారని సిట్ అభియోగాలు మోపుతోంది. అదేవిధంగా ప్రసాదాల తయారీకి వినియోగించే నెయ్యి కల్తీ అయిందని తెలిసి కూడా ఆ విషయం దాచిపెట్టినట్లు సిట్ చెబుతోంది. మైసూరులోని సీఎఫ్టీఆర్ఐ ల్యాబ్ వెజిటబుల్ ఆయిల్స్ తో నెయ్యి కల్తీ అయినట్లు గుర్తించి, ఆ రిపోర్టును టీటీడీకి పంపింది. దాన్ని పరిశీలించాల్సిన సురేంద్రనాథ్ అనే టీటీడీ డెయిరీ నిపుణుడు అన్ని పారామీటర్లు సక్రమంగా ఉన్నట్లు నివేదిక సమర్పించినట్లు సిట్ గుర్తించింది. ఇలా మొత్తం నిందితులు అంతా తమతమ స్థాయిల్లో సహకరించి శ్రీవారి ప్రసాదంలో కల్తీకి కారణమయ్యారని సిట్ తేల్చిందని అంటున్నారు.

# కొత్త సీఎస్ గా సాయిప్రసాద్.. ఫిబ్రవరి వరకు విజయానంద్ కు చాన్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పదవీ కాలాన్ని మరో మూడు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డిసెంబరు 1వ తేదీ నుంచి 2026 ఫిబ్రవరి 28 వరకూ సీఎస్ పదవీకాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర సాధారణ పరిపాలనశాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో ఆయన రిటైర్మెంట్ తర్వాత కొత్త ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుత జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయిప్రసాద్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. వచ్చే ఏడాది మార్చి 1న ఆయన సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

వాస్తవానికి నవంబరు 30న సీఎస్ విజయానంద్ పదవీ విరమణ చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయన పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు పొడిగిస్తూ కేంద్ర డిపార్టుమెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డిఓపిటి) పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వచ్చే ఫిబ్రవరి 28వ తేదీ వరకు సీఎస్ విజయానంద్ పదవిలో కొనసాగుతారు. ఇక విజయానంద్ తర్వాత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అవుతున్న సాయిప్రసాద్ 1991 ఐఏఎస్ బ్యాచ్ అధికారి. 1992లో వరంగల్ జాయింట్ కలెక్టర్ గా కెరీర్ ప్రారంభించారు. ఉమ్మడి రాష్ట్రంలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. కొన్నాళ్లు కేంద్ర సర్వీసుల్లో కూడా సాయి ప్రసాద్ పనిచేశారు.

ఇక కొత్త సీఎస్ కానున్న సాయిప్రసాద్ వచ్చే ఏడాది మే నెలలో పదవీ విరమణ చేయనున్నారు. అయితే ఆయన పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించే అవకాశం ఉందని అంటున్నారు. ఐఐటీ ఢిల్లీ నుంచి ఎంటెక్ గ్రాడ్యుయేట్ అయిన సాయిప్రసాద్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) చీఫ్ కమిషనరుగా ఏపీ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ సీఎండీగా పనిచేశారు. ఏపీ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ హోదాలోనూ కొన్నాళ్లు సేవలు అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు అత్యంత సన్నిహిత అధికారిగా సాయిప్రసాద్ ను చెబుతారు.

కాగా, జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న అధికారులు తర్వాత సీఎస్ లుగా పదోన్నతులు పొందడం ఆసక్తి రేపుతోంది. గతంలో సీఎస్ లుగా పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్, కేఎస్ జవహర్ రెడ్డి కూడా గతంలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పనిచేస్తూ సీఎస్ లుగా పదోన్నతులు పొందారు. ప్రస్తుతం జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జి.సాయిప్రసాద్ తాజాగా సీఎసగా నియమితులయ్యారు. ఒకే శాఖ.. ఒకే గది.. నుంచి ముగ్గురు సీఎస్‌లు అయ్యారని ఐఏఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పుడు ఈ గది ప్రత్యేక సెంటిమెంట్‌గా మారుతుందేమోనని కొందరు ఐఏఎస్‌లు అంటున్నారు.

# రికార్డ్ బద్దలు కాదు.. సరికొత్త చరిత్ర: సచిన్ ఆల్‌టైం రికార్డ్ బ్రేక్ చేసిన కోహ్లీ



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీకి రికార్డ్స్ బ్రేక్ చేయడం కొత్త కాదు. ప్రతి మ్యాచ్ లో ఏదో ఒక రికార్డ్ బ్రేక్ చేస్తూ క్రికెట్ లో దూసుకెళ్తాడు. అయితే ఈ సారి రికార్డ్ బద్దలు కొట్టడం కాదు సరికొత్త చరిత్ర సృష్టించాడు. అదేంటో కాదు ఒకే ఫార్మాట్ లో అత్యధిక సెంచరీలు సాధించడం. ఆదివారం (నవంబర్ 30) రాంచీ వేదికగా సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి వన్డేలో కోహ్లీ సెంచరీతో సత్తా చాటాడు. 102 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న విరాట్.. ఓవరాల్ గా 120 బంతుల్లో 135 పరుగులు చేసి అదిరిపోయే ఇన్నింగ్స్ ఆడాడు. కోహ్లీకి వన్డే ఫార్మాట్ లో ఇది 52వ సెంచరీ కావడం విశేషం.

క్రికెట్ లో ఇప్పటివరకు ఒక ఫార్మాట్ లో ఏ ప్లేయర్ కూడా 52 సెంచరీలు చేయలేదు. సచిన్ టెండూల్కర్ టెస్టుల్లో 51 సెంచరీలు చేస్తే.. ఈ మ్యాచ్ కు ముందు కోహ్లీ వన్డేల్లో 51 సెంచరీలు చేశాడు. ప్రస్తుతం సఫారీలపై కోహ్లీ సెంచరీ కొట్టడంతో కోహ్లీ వన్డే సెంచరీల సంఖ్య 52కి చేరింది. దీంతో సింగిల్ ఫార్మాట్లో అత్యధిక? శతకాల వీరుడిగా ఉన్న టీమిండియా బ్యాటింగ్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ సెంచరీతో ఒకే ఫార్మాట్లో అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్ గా చరిత్ర సృష్టించాడు. కోహ్లీ అంతర్జాతీయ కెరీర్ లో ఇది 83వ సెంచరీ. 100 సెంచరీలతో సచిన్ అగ్రస్థానంలో ఉన్నాడు.

సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి వన్డే విషయానికి వస్తే టీమిండియా భారీ స్కోర్ తో చెలరేగింది. ఆదివారం (నవంబర్ 30) రాంచీ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ లో సొంతగడ్డపై సఫారీ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ భారీ స్కోర్ చేశారు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సెంచరీ (120 బంతుల్లో 135: 11 ఫోర్లు, 7 సిక్సర్లు)తో విధ్వంసం సృష్టిస్తే.. రోహిత్ శర్మ (57) హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. కేఎల్ రాహుల్ (60) కెప్టెన్ ఇనింగ్స్ తో సత్తా చాటాడు. దీంతో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 349 పరుగులు చేసింది. కోహ్లీ 135 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. సౌతాఫ్రికా బౌలర్లలో బార్ట్ మాన్, బర్గర్, జాన్సెన్, బాష్ తలో రెండు వికెట్లు తీసుకున్నారు.

# KKR తప్ప మరో జట్టుకు ఆడను.. ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించి షాక్ ఇచ్చిన రస్సెల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026కి ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ మాజీ ప్లేయర్ ఆండ్రీ రస్సెల్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. 37 ఏళ్ల రస్సెల్ ఐపీఎల్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఆదివారం (నవంబర్ 30) ఇంస్టాగ్రామ్ ద్వారా రస్సెల్ ఈ విషయాన్ని వెల్లడించి ఫ్యాన్స్ కు బిగ్ షాక్ ఇచ్చాడు. తాను వేరే ఫ్రాంచైజీతో ఒప్పందం కుదుర్చుకోనని.. బదులుగా 2026 సీజన్ కోసం కేకేఆర్ సపోర్టింగ్ స్టాఫ్ లో "పవర్ కోచ్"గా చేరుతానని ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా తెలిపాడు. 2026 ఐపీఎల్ మినీ వేలానికి ముందు కేకేఆర్ జట్టు తనను రిలీజ్ చేయడంతో రస్సెల్ ఈ నిర్ణయం తీసుకున్నాడు.

రస్సెల్ ఇంస్టాగ్రామ్ పోస్ట్ లో ఇలా ఉంది. "ఐపీఎల్‌లో నాకు కొన్ని అద్భుతమైన ప్రయాణం.. గొప్ప జ్ఞాపకాలు ఉన్నాయి. సిక్సర్లు కొట్టడం, మ్యాచ్ లు గెలిపించడం, మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ ట్రోఫీ గెలవడం వంటిని చాలా మధురమైన జ్ఞాపకాలు. నేను ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు ఇదే అత్యుత్తమ నిర్ణయం అని నాకు అనిపించింది. నేను వేరే జట్టుకు వెళ్లాలని అనుకోవడం లేదు. ఫ్యాన్స్ నాలో కొంత ఆట మిగిలి ఉందని.. నన్ను కొని సీజన్ ల పాటు ఆడమని కోరారు. అయితే ఇదే నా రిటైర్మెంట్ కు సరైన సమయం అనిపించింది". అని రస్సెల్ చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ కు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ రస్సెల్ ను ఈ సారి ఆ జట్టు ఫ్రాంజైజీలు రిటైన్ చేసుకోవడానికి ఆసక్తి చూపించలేదు. దశాబ్ద కాలంగా కేకేఆర్ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించిన విండీస్ ఆల్ రౌండర్ ను ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ కు ముందు రిలీజ్ చేసి ఊహించని షాక్ ఇచ్చింది. అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన రస్సెల్.. గత సీజన్ లో ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో కేకేఆర్ రస్సెల్ ను వదులుకునేందుకు సిద్ధమైంది.కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆండ్రీ రస్సెల్ 109 మ్యాచ్‌లు ఆడి 2593 పరుగులు చేశాడు. కేకేఆర్ తరపున బౌలింగ్ లోనూ రాణించి 122 వికెట్లు పడగొట్టాడు. రస్సెల్ జట్టులో ఉన్నప్పుడు కేకేఆర్ రెండు టైటిల్స్ కూడా గెలుచుకుంది. రస్సెల్ 2014 నుండి కేకేఆర్ జట్టు తరపున ఆడుతున్నాడు. 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ ముందు రస్సెల్ ను కేకేఆర్ రూ.12 కోట్లకు రిటైన్ చేసుకుంది. 2025 ఐపీఎల్ సీజన్ లో ఈ విండీస్ ఆల్ రౌండర్ 167 పరుగులు మాత్రమే చేసి 8 వికెట్లు పడగొట్టాడు. వయసు ఎక్కువగా ఉండడంతో పాటు ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడం రస్సెల్ కు మైనస్ గా మారింది.

2025లో అజింక్య రహానే కెప్టెన్సీలోని కేకేఆర్ జట్టు 14 మ్యాచ్‌లలో కేవలం 5 విజయాలతో పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో నిలిచింది. 2024 లో శ్రేయాస్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ అద్భుతంగా ఆడి టైటిల్ గెలిచింది. 2025 ఐపీఎల్ సీజన్ లో కేకేఆర్ ప్లే ఆఫ్స్ కు చేరకపోవడంతో 2026 ఐపీఎల్ సీజన్ లో కొత్త వ్యూహాలతో బరిలోకి దిగనుంది. 2026 ఐపీఎల్ సీజన్ కు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ తమ కోచింగ్ సిబ్బందిలో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేసింది. జట్టుకు కొత్త ప్రధాన కోచ్ గా అభిషేక్ నాయర్ నియమించిన కేకేఆర్.. గురువారం (నవంబర్ 13) షేన్ షేన్ వాట్సన్‌ను అసిస్టెంట్ కోచ్‌గా ప్రకటించింది. తాజాగా న్యూజిలాండ్ దిగ్గజ ఫాస్ట్ బౌలర్ టిమ్ సౌథీని కొత్త బౌలింగ్ కోచ్‌గా నియమించుకున్నారు.

# వన్డేల్లో రోహిత్ శర్మ సరికొత్త రికార్డు.. అఫ్రిది రికార్డు తెరమరుగు

**వన్డే క్రికెట్‌లో అత్యధిక సిక్సర్ల రికార్డు నెలకొల్పిన రోహిత్ శర్మ**

**పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్ షాహిద్ అఫ్రిది రికార్డు బద్దలు**

**అఫ్రిది కంటే 100 ఇన్నింగ్స్‌లు వేగంగా ఈ ఘనత సాధించిన హిట్‌మ్యాన్**

**ఈ మ్యాచ్‌లో 57 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్ ఆడిన రోహిత్**



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత మాజీ కెప్టెన్, స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ వన్డే క్రికెట్‌లో సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఈ ఫార్మాట్‌లో అత్యధిక సిక్సర్లు (352) బాదిన ఆటగాడిగా నిలిచాడు. ఈ క్రమంలో, పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్ షాహిద్ అఫ్రిది పేరిట ఉన్న రికార్డును 'హిట్‌మ్యాన్' అధిగమించాడు. ఇవాళ దక్షిణాఫ్రికాతో తొలి వన్డేలో రోహిత్ శర్మ ఈ ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు.ఈ మ్యాచ్‌కు ముందు అఫ్రిది (351 సిక్సర్లు) రికార్డును సమం చేయడానికి రోహిత్‌కు రెండు సిక్సర్లు అవసరమయ్యాయి. ఆఫ్ స్పిన్నర్ ప్రినిలాన్ సుబ్రాయెన్ బౌలింగ్‌లో వరుసగా రెండు భారీ షాట్లతో అఫ్రిది రికార్డును సమం చేశాడు. ఆ తర్వాత మార్కో జాన్‌సెన్ బౌలింగ్‌లో తన ఫేవరెట్ పుల్ షాట్‌తో మరో సిక్సర్ బాది ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నాడు. 38 ఏళ్ల వయసులోనూ తనదైన శైలిలో బ్యాటింగ్ కొనసాగిస్తూ ఈ అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. విశేషమేమిటంటే, అఫ్రిది కంటే దాదాపు 100 ఇన్నింగ్స్‌లు తక్కువ ఆడి రోహిత్ ఈ మైలురాయిని చేరుకోవడం గమనార్హం.ఈ మ్యాచ్‌లో ఆరంభంలోనే 1 పరుగు వద్ద టోనీ డి జోర్జి క్యాచ్ జారవిడచడంతో రోహిత్‌కు లైఫ్ లభించింది. ఆ తర్వాత విరాట్ కోహ్లీతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. నిలదొక్కుకున్నాక బౌండరీలతో విరుచుకుపడ్డాడు. రికార్డు సాధించిన తర్వాత దూకుడుగా ఆడుతూ యన్‌సెన్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. కోహ్లీతో చర్చించినా డీఆర్ఎస్ తీసుకోకుండా పెవిలియన్‌కు చేరాడు. మొత్తం 51 బంతులాడిన రోహిత్ 5 ఫోర్లు, 3 సిక్సులతో 57 పరుగులు చేశాడు. ఈ రికార్డుతో క్రిస్ గేల్, ధోనీ, జయసూర్య వంటి దిగ్గజాల సరసన రోహిత్ అగ్రస్థానంలో నిలిచాడు.

# డైరెక్టర్ కోసం హీరో వెయిటింగ్ !



సప్తమి గౌడ వెల్వెట్ చీరలో అబ్బురపరుస్తుంది





అనన్య పాండే తన ఫేవరెట్ లుక్స్‌లో ఒకదాన్ని షేర్ చేసింది

అన్నీ అనుకున్నట్లు జరిగితే - ఎల్ సీ యూ - నుంచి - ఖైదీ 2 - ఇప్పటికే మొదలవ్వాలి. కానీ కార్తీ వేర్వేరు సినిమాలతో బిజీగా ఉండగా, లోకేష్ కనగరాజ్ తన పనుల్లో తాను బిజీగా ఉన్నాడు. మరి ఈ డిలేకి కారణం ఏంటి? అంటే? కొన్నాళ్ల పాటు డైరెక్షన్ పక్కన బెట్టి హీరోగా లక్ చెక్ చేసుకోవడమే. %-%కూలీ%-% రిలీజ్ అనంతరం లోకేష్ కనగరాజ్ హీరోగా మ్యాకప్ వేసుకున్న సంగతి తెలిసిందే. అరుణ్ మాథేశ్వర్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. లోకేష్ మార్క్ క్రైమ్ థ్రిల్లర్ కావడం..హీరో ఛాన్స్ అనే సరికి లోకేష్ కూడా వెయిటింగ్ ఎందుకునుకున్నాడో? ఏమో గానీ మారు మాట్లాడకుండా పట్టాలెక్కించాడు ప్రాజెక్ట్.

**డిసెంబర్ లో రెండు రిలీజ్ లతో:**

డీసీ%-% అనే టైటిల్ తో తెరకెక్కుతోన్న చిత్రమిది. మరి ఈ సినిమా రిలీజ్ ఎప్పుడు అంటే వచ్చే ఏడాది సమ్మర్ వరకూ రిలీజ్ కాదు. మరి %-%ఖైదీ2%-% మొదలయ్యేది ఎప్పుడు? అంటే రిలీజ్ తర్వాతేనని తెలుస్తోంది. దీంతో లోకేష్ కోసం కార్తీ వెయిట్ చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం కార్తీ హీరోగా %-%మార్షల్%-% అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా తప్ప మరే సినిమా షూటింగ్ దశలో లేదు. కార్తీ నటించిన - వా వాతయార్ - ఇప్పటికే రిలీజ్ కు రెడీ గా ఉంది. డిసెంబర్ లో ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. కార్తీ నటిస్తోన్న మరో చిత్రం - సర్దార్ - 2 కూడా షూటింగ్ పూర్తి చేసుకుంది.

**కార్తీకి ఇదో కొత్త ఎక్స్ పీరియన్స్:**

ప్రస్తుతం ఆ ప్రాజెక్ట్ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఈ సినిమా వచ్చే ఏడాది ఆరంభంలో రిలీజ్ అవుతుంది. ఈ రెండు సినిమాలకు సంబంధించి కార్తీ కేవలం ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే పూర్తి చేయాల్సి ఉంది. ఆ రెండు రిలీజ్ అయితే వాటి నుంచి పూర్తిగా రిలీవ్ అవుతాడు. - మార్షల్ - కూడా మరో రెండు..మూడు నెలల్లో షూటింగ్ పూర్తవుతుందని సమాచారం. ఆ తర్వాత - ఖైదీ 2 - మొదలయ్యే వరకూ కార్తీకి వెయిటింగ్ తప్పదు. ఆ వెయిటింగ్ లోకేష్ వల్లే. ఇలా డైరెక్టర్ కోసం హీరో వెయిట్ చేయడం అన్నది కార్తీ అనుభవంలో ఇదే తొలిసారి కావొచ్చు.

**కొత్త కథలు వినే ఛాన్సుంది:**

సాధారణంగా హీరోల కోసం డైరెక్టర్లు వెయిట్ చేస్తుంటారు. కానీ లోకేష్-కార్తీ మధ్య సన్నివేశం అందుకు భిన్నంగా కనిపిస్తుంది. మరి ఈ గ్యాప్ లో కార్తీ ఏం చేస్తాడు? అంటే కొత్త కథలు వినడానికి అవకాశం ఉంది. - మార్షల్ - కూడా నత్తనడకన షూటింగ్ జరుతుంది. దీంతో కార్తీ కి సమయం ఎక్కువగానే దొరుకుతుంది. షూటింగ్ ఉంటే చేయడం లేదంటే కథలు వినడంపైనే దృష్టి పెడుతున్నట్లు తెలుస్తోంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965